# కర్నూలు | నంద్యాల వార్త

30 అక్టోబర్ , 2024 బుధవారం పేజీలు 4


# రైతులు భయపడాల్సిన అవసరంలేదు

- భూముల సమస్యలు పరిష్కరిస్తాం
- రైతులు అధికారులకు సహకరించాలి
- సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్



**రచ్చుమర్రి(మంత్రాలయం), అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మంత్రాలయం మండలంలోని రీ-సర్వే పూర్తయిన గ్రామల రైతులు భయపడాలి ్స న అవసరంలేదని, తప్పకుండా రైతుల భూముల సమస్యలు పరిష్కరిస్తామని సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామంలో నిర్వహించిన గ్రామసభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల సమస్యలు ఉన్నరైతులు ధరఖాస్తు రూపంలో రెవిన్యూ అధికారులకు తెలియజేయాలన్నారు. అధికారులు ధరఖాస్తులను పరిశీలించి, సమస్యలను గుర్తించి పరిష్కరిస్తారన్నారు. విస్తీర్ణం, జాయింట్ ఎల్‌పిఎం సమస్యలు, కుటుంబ సభ్యుల భూముల సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తామన్నారు. కావున రైతులు ప్రభుత్వం కల్పించినఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. అధికారులు భూముల వద్దకు వచ్చినప్పుడు రైతులు సహకరించాలని కోరారు. రైతులు సహకరించినప్పుడే సమస్యను పరిష్కరించడానికి వీలుకలుగుతుందన్నారు. గ్రామానికి తాగునీరు, సాగునీరు అందించాలని, గ్రామంలో వలసలు నివారించి ఉపాధి కల్పించాలని, ఏకపక్షంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని సమాచారహక్కుచట్టంతో సమాచారం ఇవ్వని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఆర్‌టిఐ జిల్లా లీగల్‌సెల్ కన్వీనర్ విజయ్‌కుమార్. పక్కీరప్ప సబ్‌కలెక్టర్‌ను కోరారు. తప ్పకుండా గ్రామ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహశిల్దార్ సల్కాపురం రవి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరాజు, విఆర్‌ఓ నరసప్ప, గ్రామ సర్వేయర్ తిమ్మేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యం మాదే.. మెడిసిన్ మాదే..!?

- పేదోడికి భారమవుతున్న ప్రవేట్ వైద్యం
- సిజరిన్‌ల పేరుతో తల్లులకు కోతలే..!
- కనిపించని సాధారణ కాన్పులు
- ఆరోగ్యశ్రీ అనుమతులు ఉన్నా.. తప్పని సరిగా.. బిల్లులు చెల్లించాల్సిందే
- ప్రజల ప్రాణాలతో చలగాటం
- కార్పోరేట్ తరహలో ఉపందుకున్న వైద్యం



నవమాసాలు బిడ్డను కడుపులో పెట్టుకోని పురిటి నొప్పులతో జన్మనిచ్చేందుకు మూడు నెలల నుంచి వైద్యాధికారుల దగ్గరకు వెళ్లి పరీక్షలు నిర్వహించి వైద్యాధికారులు సూచించిన సలహాలు పాటించి బిడ్డ, తల్లిని సురక్షితంగా కాపాడుతామని చెబుతూ చివరకు జన్మనిచ్చే సమయంలో కాసుల కోసం కక్కుర్తి పడుతూ తల్లి కడుపు కోతలే అధికమవుతున్నాయని చెప్పవచ్చు. వైద్యం మాదే.. మెడిసిన్ మాదే అంటూ ఆత్మకూరు పట్టణంలో కార్పోరేట్ తరహలో వస్తున్న వైద్య వ్యాపారం దందాను అరికట్టడంలో అధికారులు విఫలమైయ్యారని చెప్పవచ్చు.

**ఆత్మకూరు, అక్టోబర్28, ప్రభాతవార్త:** విచ్చలవిడిగా ప్రజల నుంచి దోపిడి చేస్తూ మెడిసిన్ మాపియాలో జరుగుతున్న అధిక ఫీజుల దోపిడిని అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందని.. వివిద పరీక్షల పేరులతో వేలకు వేల రూపాయాలు పేద ప్రజల నుంచి వసూలు చేస్తూ పేరుకే కార్పోరేట్ వైద్యశాలు అని గొప్పగా చెబుకుంటున్న వైద్యులకు మరో మాఫియా కొనసాగించే విదంగా ప్రవేట్ వైద్యశాలల వ్యాపారం కొనసాగుతుందని మరో విశేషం. ప్రతి చోట వైద్య వ్యాపారంతో దోపిడి చేస్తున్న కొన్ని ప్రవేట్ ఆసుపత్రిలలో అంతు చిక్కడం లేదు. అయితే ప్రభుత్వం అతి తక్కువ సమయంలోనే గత ప్రభుత్వం చేత గుర్తింపు పొందిన ప్రవేట్ వైద్యశాలలో ఆరోగ్యశ్రీ ఉన్న ఫీజులు చెల్లించుకోక తప్పడం లేదంటూ బాధితులు వాపోతున్నారు. వివిద రోగాలకు శస్త్ర చికిత్సలు అందించి ఆరోగ్యశ్రీ పేరులతో వేలకు వేల రూపాయాల బిల్లులు ప్రజల నుంచి వసూలు చేస్తున్నారనే విషయం బయటకు పొక్కడం లేదు. మెడిషిన్ మాపియా మాదే.. వ్యాపారం మాదే అనే చందంగా ఆత్మకూరు పట్టణంలో జరుగుతున్న వైద్య మాఫియాపై అధికార యంత్రాంగం కన్నెత్తి చూడడం లేదని చెప్పవచ్చు. ఎంత మంది గర్భవతి మహిళలు వైద్యశాలక వస్తే తొమ్మిది నెలల పాటు చికిత్స అందించి సాదారణ కాన్పు చేయాల్సిన వైద్యులు సాదారణ కాన్పులో సిజరిన్‌ల పేరుతో దొపిడిని కొనసాగిస్తున్నారు. పేద ప్రజల నుంచి వేలకువేల రూపాయాలు వసూలు చేస్తూ .. ప్రజల నుంచి ముక్కుపిండి వసూలు చేసు_న్న వైద్యవ్యాపారంను ఉన్నత అధికారులు అడ్డుకుంటారా అనే విషయాన్ని వేచిచూద్దాం.

# పారిశ్రామికాభివృద్ధిలో.. భాగస్వాములు కావాలి

- రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్



**కొత్తపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్తః** నూతన పారిశ్రామిక విధానంతో రాష్ట్రాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా పెట్టుబడుల కేంద్రంగా మార్చాలన్న ముఖ ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యంలో భాగసా ్వములు కావాలంటూ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ శ్రీసిటి పరిశ్రమల ప్రతినిధులకు పిలుపునిచ్చారు. మంగళవారం శ్రీసిటి పరిశ్రమల ప్రధాన కార్యనిర్వాహకులు (సిఈఓలు) ఇతర ఉన్నతాధికారులతో సమావేశమైన ఆయన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన పారి శ్రామిక విధానం-4.0 తీరుతెన్నుల గురించి వివరించారు. నూతన పారిశ్రామిక విధానం ద్వారా రాబోయే ఐదేళ్ళల్లో రూ.30 లక్షల కోట్ల పెట్టుబడులను 10 బిలియన్ డాలర్ల విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే ధ్యేయంగా కార్యచరణను అమలు చేస్తామని మంత్రి చెప్పారు. ఈవిధానంలో సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమలు (ఎం ఎస్ ఎం ఈ), ఎలక్ట్రానిక్స్ ఆహార శుద్ధి పర్యావరణ హరిత శక్తి, ప్రైవేట్ పారిశ్రామిక పార్కులపై ప్రత్యేక శ్రద్ధపెట్టామని వివరించారు. మంత్రి వ్యాఖ్యాలకు కొనసాగింపుగా రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యంశాఖ కార్యదర్శి డా.ఎన్ యువరాజ్ మాట్లాడుతూ మరింత విశ్లేషణతో వేగవంతమైన వా ్యపార విధానం కోసం తీసుకువస్తున్న వివిధ నిర్ణయాలు పెట్టుబడిదారులకు అనుకూలమైన విధానాలు, పరిశ్రమల కోసం అవసరమైన మౌలిక సదుపాయాల స్థాపన అభివృద్ధి రంగాల వారిగా ప్రోత్సాహకాలతో కూడిన కార్యక్రమాల గురించి వివరించారు. ఎలక్ట్రానిక్స్ తయారీ రంగంలో గణనీయమైన పెట్టుబడులను ఆకర్శించడం, ఉదో ్యగాలను సృష్టి ్టంచడం, ఆర్థిక అభివృద్దిని పెంచడం రాష్ట్ర లక్ష్యంలో భాగంగా వివరించారు. సమావేశానికి హాజరయిన వివిధ పారి శ్రామిక సంస్థల ప్రతినిధులు నూతన పారిశ్రామిక విధానాన్ని హార్షిస్తు ముఖ్యంగా పనులు వేగవంతంగా సాగేలా చేసే (స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్)విధానానికి ప్రశంసలు తెలియజేశారు. ఎంఎస్ఎంఈ, ఎలక్ట్రానిక్స్ రంగాలకు ఉద్దేశించిన ప్రోత్సాహకాలను అభినందిస్తు పెండింగ్‌ల ఉన్న ప్రోత్సాహకాలను త్వరగా రీయింబర్స్‌మెంట్ చేయాలని అభ్యర్థించారు. శ్రీసిటి పారిశ్రామిక వర్గానికి నూతన పారిశ్రామిక విధానం దాని ముఖ్య అంశాలను వివరిస్తు ప్రత్యే ్యక కార్యక్రమం నిర్వహించినందుకు మంత్రి, కార్యదర్శికి శ్రీసిటి మేనేజింగ్ డైరెక్టర్ డా.రవీంద్ర సన్నారెడ్డి ధన్యవాదాలు తెలిపారు. పర్యటనలో భాగంగా మంత్రి, పరిశ్రమల శాఖ కార్యదర్శి శ్రీసిటిలో వివిధ అభివృద్ధి కార్యకలాపాలను ప్రత్యక్షంగా పరిశీలించారు.

# పోలీసులకు పదోన్నతులతోనే గుర్తింపు, ఉత్సాహం...

- కర్నూలు రేంజ్ డిఐజి డా.కోయ ప్రవీణ్



**కర్నూలు విద్య, అక్టోబర్ 29, ప్రభాతవార్తః** పోలీసులకు పదోన్నతులు ఎంతో గురి_ంపు ఉత్సా హాన్ని ఇస్తాయని కర్నూలు రేంజ్ డిఐజి డా. కోయ ప్రవీణ్ అన్నారు. రాయలసీమ రేంజ్‌లోని అనంతపురం జిల్లాకు చెందిన నలుగురికి, సత్యసాయి జిల్లాకు చెందిన 7 మంది ఎస్ఐలకు పదోన్నతులు రావడం జరిగిందన్నారు. ఈసందర్బంగా మంగళవారం కర్నూలు రేంజ్ డిఐజి కార్యాలయంలో పదోన్నతులు పొందిన ఎస్సైలు కర్నూలు రేంజ్ డిఐజిని మర్యాదపూర్వకంగా కలిశారు. పదోన్నతులు రావడం అభినందనీయమని, మిగిలిన సర్వీసును కూడ రిమార్కు లేకుండా పూర్తిచేయాలని విధులలో మంచి ప్రతిభ కనబరిచి మరిన్ని పదోన్నతులు పొందాలని ఎస్సైలకు డిఐజి కోయ ప్రవీణ్ సూచించారు. కార్యక్రమంలో డిఐజి మేనేజర్ విజయరాజు ఉన్నారు.

# జిల్లా సొసైటీ డైరెక్టర్‌గా.. కొత్తకోట శ్రీను

: శ్రీనును సత్కరించిన కర్నూలు ఎంపి నాగరాజు
: విద్యార్థిదశనుంచే రాజకీయాలపట్ల ఆసక్తి
: చిన్నవయస్సులోనే ప్రజాప్రతినిధిగా కొత్తకోట
: పదవులు లేకున్నా ప్రజాసేవలోనే అన్న శ్రీను



**డోన్, అక్టోబరు 29, ప్రభాతవార్త** విద్యార్థి దశలోనే రాజకీయాలపట్ల అమితమైన ఆసక్తిని కనబర్చేవాడు. డిగ్రీ చదివే రోజుల్లోనే విద్యార్థి సంఘ ఎన్నికల్లో క్రియాశీలక పాత్ర పోషించిన నేపథ్యంలో విద్యార్థిదశ ముగిసిన వెంటనే జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతకమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) తరుపున ప్రజాప్రతినిధిగా ఎన్నికైన అతి చిన్నవయస్కుడు. చిన్నతనంలోనే ఎంపిటిసిగా ఎన్నికై నిరంతరం ప్రజాసమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో అలుపెరగని గళం విప్పుతూ గుర్తింపును తెచ్చుకున్న నిరంతర రాజకీయ సేవా శ్రామికుడు కొత్తకోట శ్రీనివాస్‌యాదవ్. తాజాగా ఆయన రైతాంగానికి పడుతున్న కష్టాన్ని, రైతులకు అందిస్తున్న సేవలను గుర్తించి ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపకందారుల సొసైటీ డైరెక్టర్‌గా కొత్తకోట శ్రీనును ఎన్నుకున్నారు. జిల్లాలోని డైరెక్టర్లంతా కలిసి శ్రీనును సొసైటీ జిల్లా డైరెక్టర్‌గా ఎన్నుకోవడంతో జిల్లాస్థాయిలో మంగళవారం సమావేశాన్ని నిర్వహించి రాష్ట్ర గొర్రెల పెంపకందారుల ఫెడరేషన్ స్టేట్ ఛైర్మన్ వై నాగేశ్వరరావు ఆద్వర్యంలో ఘనంగా సన్మానకార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కర్నూలు ఎంపి బస్తాపాటి నాగరాజు ఈ మేరకు కొత్తకోట శ్రీనుయాదవ్‌ను పూలమాలలతో సత్కరించి దుశ్శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లాలోని సొసైటీ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. కాగా శ్రీను ఎన్నిక కావడంపట్ల కొత్తకోట గ్రామానికి చెందిన సొసైటీ సభ్యులతోపాటు గ్రామస్థులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీరామ థియేటర్‌సమీపంలోని శివరాం సప్లైర్స్‌వద్ద ఘనంగా సన్మానించారు. ఇదిలావుండగా గ్రామంలో భూస్వామ్య పెత్తందార్లుగా ఉండే ప్రస్తుత రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా అతి చిన్నవయస్సునుంచే కమ్యూనిజం భావాలతో ఎదిరిస్తూ ప్రజలను కూడగడ్తూ నిరంతరం తిరుగుబాటు చేయడం ఇప్పటికీ కొనసాగిస్తూనే ఉండటం విశేషం.

# ఎమ్మెల్యేకు పిలుపివ్వకుండానే .. అభివృద్ధి పనులకు భూమి పూజ

- గైర్హాజరైన ఎంపిడివో, డి.ఇ, పంచాయతీ కార్యదర్శిలు
- కానరానీ కూటమి నేతలు
- హడావిడంతా వైసీపీదే..!



**కోడుమూరు, అక్టోబర్ 29, ప్రభుతవార్త ః** కోడుమూరు మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలోని ఆయా వీధులల్లో పలుచోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను మంగళవారం పాలక వర్గం ఎంతో ఆర్బాటంగా భూమి పూజల కార్యక్రమాలను చేపట్టారు. అయితే ఈ పనులకు ప్రొటోకాల్ ప్రకారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరికి పిలుపు ఇవ్వాల్సి ఉండగా ఆ గౌరవ మర్యాదలను ఇక్కడి అధికారులు మరువడం గమనార్హం. కాగా ఇక్కడ జరిగిన అధికార కార్యక్రమాలకు మాజీలకు ప్రొటాకాల్ ఇచ్చారూ కానీ ఈ కార్యక్రమాలకు గౌరవ శాసన సభ్యులకు గౌరవం దక్కక పోవడంపై స్థానిక ప్రజలకు చర్చనీయాంశంగా మారింది. దీంతో ఈ కార్యక్రమాలకు స్థానిక ఎంపిడివో రాముడు, కోడుమూరు పంచాయతీరాజ్ సబ్‌డివిజన్ డి.ఇ.ఇ కర్రెన్న, కోడుమూరు గ్రామ పంచాయతీ కార్యదర్శి అజయ్‌భాస్కర్లు గైర్హాజర్ అయ్యారు. అనంతరం సాగిన అభివృద్ధి పనులకు మండల ఇంజనీర్ గంగరాజు నేతృత్వంలో జరిగిన ఈ పనులను కోడుమూరు మేజర్ గ్రామ పంచాయతీ టీడీపీ సర్పంచ్ భాగ్యరత్న, కోడుమూరు వైసీపీ జడ్పీటీసీ సభ్యులు బి.రఘునాథ్‌రెడ్డిలు భూమి పూజలు చేశారు. కాగా గత ఐదేళ్లుగా ప్రతిపక్ష హోదాలో ఉన్న కూటమి పార్టీలకు నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైనా.. నియోజకవర్గ కేంద్రంలో నేడు చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ఇక్కడ ఉన్న కూటమి పార్టీలకు చెందిన తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తల జాడలు కాన రాకపోవడం శోచనీయం. ఏది ఎమైనా గత ఐదేళ్ల వైసీపీ పాలనను తిరస్కరించి .., జనమంతా కూటమికి జై కొట్టినా .. కోడుమూరులో మాత్రం ఇంకా వైసీపీ శ్రేణుల హడావిడే కనిపించడం కొసమెరుపు... ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఆంధ్రయ్య, కోడుమూరు మండల వైసీపీ కన్వీనర్ బి.రమేష్ నాయుడు, వైసీపీ మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు బి.క్రిష్ణారెడ్డి, వైసీపీ ఎంపిటీసీ సభ్యులు అనురాధ, పంచాయతీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షనే ధ్యేయంగా చర్యలు తీసుకోండి

: ఆర్థికంగా నష్టపోయిన బాదితుడికి సత్వర న్యాయం చేయాలి





**నంద్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్తప్రతినిది** పోలీసులు నేర నివారన శాంతిభద్రతల పరిరక్షనే ద్యేయంగా పెట్టుకుని పని చేయాలని కర్నూలు రేంజ్ డిఐజి ప్రవీన్‌కుమారు అన్నారు. అర్థికంగా నష్టపోయినర బాదితుడికి సత్వర న్యాయం చేయాలని సూచించారు. మంగళవారము కర్నూలు రేంజ్ డిఐడి డాకట్రు కోయ ప్రవీన నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసులకు నేర సమీక్ష నిర్వహించారు. ముందుగాఈయన కార్యాలయం వద్దకు రాగనే జిలా యస్‌పి అదిరాజ్ సింగ్ రానా అడిషనల్ యస్‌పి యుంగదర్‌బాబు పూల మొక్కలతో స్వాగతము పలికారుఅనంతరము జిల్లా సాయుద బలగాల నుఎండి గౌరవ వందనము స్వీకరించారు. అనంతరము నంద్యాల పోలీసు కార్యాలయంలోని కాన్ఫ్‌పరెన్సు హాల్ నందుఎ జిల్లాలోని నాల్గుడివిజన్‌ల డియస్‌పి సిఐలు, యస్ఐలతో డిఐజి యస్‌పి నేర సమీఓ సమావేశము నిర్వహించారు. ఈ సందర్బముగా డిఐజి మాట్లాడుతూ నంద్యాల ,ఆత్మకూరు డోన్ ఆళ్లగడ్డ సబ్ డివిజన్ దీర్గకాలంగా పెండింగులో ఉన్న కేసుల గురించి సమీక్షించారు. సభడివిజన్ వారీగా పోలీసు స్టేషన్‌లలో కేసలు పెండింగుకు గల కారణాలను అడిగి తెలుసుకుని అందుబాటులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుని దార్యప్తు పూర్తి చేసి చార్జిషిట ఫైలు చెయ్యలని అదేశించారు. నంద్యాల జిల్లాఓని ఫ్యాక్షన్ చరిత్ర కల్గిన గ్రామాల్లోని పట్టణాల్లో అల్లరి మూకలు ఫ్యాక్షన్ చరిత్ర కలిగిన వారిపై నిఘాఉంచి చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైతే మందస్తుగా బైండోవర్ చేస్తు వారి ప్రవర్తనపై నిగా ఉంచాలన్నారు. ఎలాంటి ఘటనలు పునరావృతము కాకుండా అవసరమైతే రౌడీషీట్‌లు నమోదు చేయాలన్నారు. శాంతిభద్రతల పరిరక్షణ నేర నివారణ దిశగా గిట చర్యలు తీసుకోవాలన్నారు. రాబడి డెకాయిట మొదలగు గ్రేవ్ కేసులపై దర్యాప్తులు పకడ్బందీగా ఉంచి సాక్షాదారాలు నిరూపించి బాదితునికి న్యాయం జరిగేలా పోలీసు ప్రతిష్ట పెంచే విదముగా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలపై జరిగే నేరాలు ప్రాపర్టి చీటింగ్ కేసులలో పిర్యాదులు వస్తే వెంటనే...

2లో

# అరికెర రేషన్ డీలర్‌షిప్ పై నలిగిపోతున్న రెవెన్యూ సిబ్బంది

- గత మూడు నెలల నుండి వీఆర్వోతోనే రేషన్ సప్లయ్ చేయిస్తున్న తహసీల్దార్
- రేషన్ డీలర్‌షిప్ కోసం ఇద్దరు నాయకుల మధ్య నలిగిపోతున్న రెవెన్యూ అధికారులు

**ఆలూరు రూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త:** ఆలూరు మండలం అరికెర గ్రామంలో గత మూడు నెలల నుండి రెవెన్యూ అధికారులు వీఆర్వో ద్వారానే రేషన్ సప్లయ్ చేయిస్తున్నారు. ఇప్పుడు ఆ గ్రామానికి కొత్త చిక్కువచ్చి పడింది. ఇద్దరు నాయకుల మధ్య రెవెన్యూ సిబ్బంది నలిగిపోతున్నారు. తమ కార్యకర్తలకు ఇవ్వాలంటే తమ కార్యకర్తలకే ఇవ్వాలని రెవెన్యూ సిబ్బంది పై ఒత్తిడి తేవడంతో ఎవరికి ఇవ్వాలో అర్థంకాక తలలు పట్టుకుంటున్నారు. ప్రశాంతంగా ఉన్న ఆ గ్రామంలో డీలర్‌షిప్ విషయంలో నాయకులు జోక్యం చేసుకోవడంతో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు. గతంలోనే ఇలాంటి గొడవతో ప్రశాంతంగా ఉన్న ఊరును ఫ్యాక్షన్ గ్రామంగా ముద్ర వేశారని ఆ గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయం పై ఆ గ్రామ సర్పంచ్ నాగరాజుతో ప్రభాతవార్త మాట్లాడగా ప్రభుత్వం లేని సమయంలో ఐదేళ్ల చాలా కష్టపడ్డి పార్టీ జెండా మోసి కార్యకర్తలకు అండగా ఉన్నామని గత ప్రభుత్వంలో అధికారం చెలాయించి కూటమి



ప్రభుత్వం ఏర్పడిన వెంటనే డీలర్‌షిప్ కావాలంటూ నాయకుల చుట్టు ప్రదక్షిణలు చేస్తున్న ఆ వ్యక్తుల పై ఆర్డీవోకు కూడా వినతిపత్రం ఇవ్వడం జరిగిందని గతంలో మాదిరిగానే రెవెన్యూ సిబ్బందితోనే రేషన్ సప్లయ్ చేయిస్తామని ఆర్డీవో హామీ ఇచ్చారని సర్పంచ్ నాగరాజు తెలిపారు. నాగరాజు మాట్లాడుతూ ఫా ్యక్షన్‌ను వదులుకుని గ్రామస్తులంతా అన్నదమ్ములుగా కలిసి ఉన్న గ్రామంలో రేషన్ డీలర్‌షిప్ విషయంలో చిచ్చుపెట్టడం సరికాదని ఆయన అన్నారు. ఇదే విషయం పై తహసీల్దార్ గోవింద్ సింగ్‌ను వివరణ కోరగా అయితే కొంత మంది నాయకులు నా పై డీలర్‌షిప్ విషయంలో ఒత్తిడి తేవడం వాస్తవమేనని కానీ ఆర్డీవో ఆదేశాల మేరకు ఈసారి కూడా వీఆర్వోతోనే రేషన్ బియ్యాన్ని సప్లయ్ చేయిస్తామని ఆయన తెలిపారు.

# డబ్బులిస్తే ఉద్యోగాలు రావు..

- పోటీ పరీక్షలు, ప్రతిభ అధారంగానే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు వస్తాయి



**కర్నూలు విద్య, అక్టోబర్ 29, ప్రభాతవార్తః** డబ్బులిస్తే ఉద్యోగాలు రావని ప్రతిభ అధారంగానే ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగాలు వస్తాయని కర్నూలు జిల్లా ఎస్పీ బిందు మాదవ్ అన్నారు. నిరుద్యోగ యువత దళారుల మాటలు నమ్మి మోసపోవద్దని, దళారులు ప్రభుత్వ ఉద్యోగాల పేరుతో ఆశ కలిగించి నమ్మించి మోసాలు చేస్తారు జాగ్రత్త అన్నారు. నిరుద్యోగ యువత ఇలాంటి మోసాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ మోసాలు చేస్తున్నారని పలువురు బాధితులు కర్నూలు జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. ఈసందర ్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ జాబ్స్, బా ్యంకులలో ఉద్యోగాలు సచివాలయాల్లో ఉద్యోగాలు, హోంగార్డ్స్ ఉద్యోగాలు, ఫుడ్ కార్పొరేషన్‌లలో ఉద్యోగాలు అంటూ పలు రకాల ఉద్యోగాల పేరుతో వివిధ రకాలుగా దళారులకు డబ్బులిచ్చి మోసపోతున్నారన్నారు. ఏ ఉద్యోగమైన మధ్యవర్తుల ద్వారా రాదన్నారు. అమాయకులనే లక్ష్యంగా ఎంచుకొని ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి దళారులు మోసాలకు పాల్పడుతున్నారన్నారు. ఉద్యోగాలు ఇప్పిస్తామని మోసం చేసే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఉద్యోగాల పేరుతో మోసపోతున్న ఫిర్యాదులు ఎక్కువ అవుతున్న కారణంగా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గోనెగండ్ల, అక్టోబరు 29, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని ఎస్ లింగ మదిన్నె గ్రామ సమీపాన భరత్ పెట్రోల్ బంకు వద్ద మంగళవారం చోటు చేసుకుంది. వివరాల మేరకు ఇలా వున్నాయి. అనంతపురం జిల్లా వజ్రకరూరు మండలం కొనకండ్ల గ్రామానికి చెందిన కుమ్మరి హేమాద్రి, భార్య కుమ్మరి జయలక్ష్మి, కొడుకు, కూతురు తమకున్న ఏపి21 సిఈ 8551 కారులో కర్నూలుకు వెళ్లినట్లు సమాచారం తిరుగు ప్రయాణంలో ఎస్ లింగందిన్నె గ్రామ సమీపాన భరత్ పెట్రోల్ బంక్ వద్దకు చేరుకోగానే లారీ టిఎస్ 12ఈక్యూ 9558 రోడ్డుపై సూచించకుండ రివర్స్‌గా వచ్చి కారును ఢీకొనడంతో కుమ్మరి మహేంద్రకు తీవ్ర గాయాలు కాగా, కుమార్తె, కారు డ్రైవర్‌కు రక్తస్రావ గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కర్నూలు జిజిహెచ్ ఆసుపత్రికి తరలించగా అక్కడ కుమ్మరి మహేంద్ర(38) చికిత్స పొందుతూ కోలుకోలేక మృతిచెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# నేర నివారణ శాంతిభద్రతల పరిరక్షనే ధ్యేయంగా చర్యలు తీసుకోండి

**(మొదటి పేజీ తరువాయి ) :** స్పందించిబాదితునికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. సైబర్ ఫ్రాడ్స్ కేసుల్లో నిందితులను ట్రేస్ చేయాలన్నారు. నిందతుల బ్యాంకు ఖాతాలలోని నగదును సీజ్ చేయాలన్నారు. రికవరి చేసిన మొత్తాన్ని బాదితునికు అంద చేయాలన్నారు. వీటిపై డియస్పి స్థాయి అదికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. గ్రామాల ప్రజలతో సత్స ంబందాలు పెంచుకోవాలన్నారు. మంచి పేరు తెచ్చుకోవాలన్నారు.ఘర్షనలు గొడవలు జరుగకుండా కౌన్సి లింగ్ నిర్వహించాలన్నారు. పోలీసు స్టేషన్‌లను పరిశభ్రంగా ఉంచుకోవాలన్నారుప పోలీసు స్టేషన అశ్రయించే వారి పట్ల మర్యాదపూర్వకముగా వ్యవహరించాలన్నారు. నాటు సారా కాసే వారిపై కేసులు నేమోదు చేయాలన్నారు. బెల్లం అమ్మె వారిపై కూడా కేసులు నమోదు చేయాలన్నారు. జాతీయ రహదారులలో మలుపుల వద్ద రోడ్డు ప్రమాదాల నివారణ విపత్తు నిర్వహణలపై పాఠశాల ఉపాధ్యాయులు ఇతర శాఖలసమన్వయంతో పాఠశాల విద్యార్థులకు అవగామణ సదస్సులు నిర్వహించాలన్నారు.యస్‌పి మాట్లాడుతూ కర్నూలు రేంజ్ డిఐజి అదేశాలతో శాంతిభద్రతల పరరక్షకు నేర నివారణకు గట్టి చర్యలు తీసుకుంటుమన్నారు. విది నిర్మణలో అలసత్వము వహించకుండా అప్రమత్తగా ఉంటూ శాంతిభద్రతల పరిరక్షణ నేరనివారణే ప్రధమ ధ్యేయంగా జిల్లా పోలీసు అదికారులు సిబ్బంఢ పని చేయాలన్నారు. వారిక అప్పగించిన విదుల్లో ఎత్తమ ప్రతిభ కనబరచిన వారికి ప్రతిభ పురస్కారాలు అంద చేయడము జరుగుతుందని జిల్లా యస్పి అదిరాజ్‌సింగ్ రానా చెప్పారు.విదులో ఉత్తమ ప్రతిభ కనబరుచిన ట్రాపిక్ సిఐ మల్లికార్జునగుప్తా సిసియస్ ఇస్పెక్టరు సురేష్‌కుమరు శ్రీశైలం వన్‌టౌన్ ఇస్పెక్టరు ప్రసాదరావు డోన్ టౌన్ ఇస్పెక్టరు ఇంతియాజ్ బాసా, అర్మ్‌డ్ రిజర్వు ఇస్పెక్టరు మంజూనాథ్ ఫింగర్ ప్రింట్ సబ్‌ఇస్పెక్టరు భరత్ అర్‌యస్‌ఐ దాదాపీరా, ఎఆర్ కానిస్టేబుల్ శ్రీనివాసులు సిసియస్ హెడ్ కానిస్టేబుల్ ఇబ్రహీం కానిస్టేబుల్ వెంకటేస్ స్పెషల బ్రాం.ఇ కానిస్టేబుల్ శాంతిరెడ్డి మల్లికార్జున డోన్ రూరల్ కానిస్టేబుల్ సురేస టౌన్ కానిస్టేబుల్ హరి అవుకరు రిజర్వు కానిస్టేబుల్ జిలాని నందికోట్కూరు కానిస్టేబుల్ చిన్న చెన్నయ్య పరుశురాముడు మొదలగు వారికి అపప్పగించిన విదుల్లో ఉత్తమ ప్రతిబ కనబరచినందున డిఐజి యస్‌లు ప్రశంసాపత్రాలు అందించడము జరిగింది.ఈకార్యక్రమంలోడియస్‌పిలు రామాంజీనాయక్ యుంగదర్‌బాబు, శ్రీనివాసులు రవికుమారుఅర్ డియస్‌పి శ్రీనివాసులు సిఐలు యస్‌ఐలు పాల్గొన్నారు.

# పురపాలక ఉపాధ్యాయుల పదోన్నతుల షెడ్యూల్ విడుదలపై హర్షం

**- ఎస్టీయూ నాయకులు**

**ఆదోనిలీగల్, అక్టోబర్29, ప్రభాతవార్త;** మున్సి పల్ ఉపాధ్యాయులకు ఎన్నో యేళ్లగా పెండింగ్‌లో ఉన్న పదోన్నతులకు షెడ్యల్ విడుదలయ్యిందని ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ జి.వీరచంద్రయాదవ్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం వారు స్థానిక కార్యాలయంలో మాట్లాడుతూ ఎస్టీయూ రాష్ట్ర నాయకత్వం మున్సి పల్ సమస్యల పట్ల స్పందించాలని కోరుతూ ఎస్టీయూ ప్రాతినిధ్యాలు నవంబర్ 10లోపు పదోన్నతులు ఇవ్వకపోతే 2000 డీఎస్సీ ఉపాధ్యాఉలు ఆర్థికంగా నష్టపోతారన్నారు. వెంటనే పదోన్నతులు ఇవ్వాలన్నారు. అలాగే ఈనెల 18న రాష్ట్రస్థాయి అధికారుల సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.సాయి శ్రీనివాస్, రఘునాథరెడ్డి, మున్సి పల్ ఉపాధ్యాయులు పదోన్నతులు, బదిలీలు, ఇతర సమస్యలపై ప్రాతినిద్యం చేయడం జరిగిందన్ననరు. ఇచ్చిన హామీ మేరకు ప్రమోషన్ షెడ్యూల్ విడుదల చేయడం జరిగిందన్నారు. అలాగే ఉపాధ్యాయులు బదిలీలకు ప్రత్యేక చట్టం ఏర్పాటు చేయాలన్న ఆలోచన మంచి నిర్ణయమన్నారు. అదేవిధంగా త్వరలో దీర్ఘకాలికంగా ఉన్న మున్సి పల్ ఉపాధ్యాయుల పోస్టులు ఉన్నతీకరణ, మున్సి పల్ ఉపాధ్యాయుల బదిలీలు, అర్బన్ మండలమండల విదాయధీఆరి పోస్టులు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# గ్రామసభ ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోండి..

**- రెవెన్యూశాఖ అధికారులు**

**గడివేముల, అక్టోబర్29, ప్రభాతవార్త;** ప్రభుత్వం నిర్వహించే గ్రామసభల ద్వారా భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని రెవెన్యూశాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు మంగళవారం మండలంలోని తిరుపాడు గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో బీసీ సెల్ అధ్యక్షులు సి.గిరిబాబు అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. రైతులకు సంబంధించి భూ సమస్యలపై అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. వాటిని పరిశీలించి, త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పి.ఎస్.తులసి, బి.యుగంధర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రక్తదాన ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమం




**బనగానపల్లె, అక్టోబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.లలిత ఆదేశాల మేరకు జంతుశాస్త్రశాఖ ఆధ్వర్యంలో రక్తదాన ఆవశ్యకత పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్.లలిత మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు ప్రజలకు సరైన అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బాబునాథ్ మాట్లాడుతూ రక్తదాన శిబిరం వల్ల అనేక వ్యాధుల నుండి రక్షణ పొందవచ్చునని మానసిక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందన్నారు. అదే విధంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నంద్యాల చైర్మన్ డి.పి.దస్తగిరి మాట్లాడుతూ రక్తదానం అనేది ప్రాణదానంతో సమానమని 8 నుండి 65 సంవత్సరాల ఆరోగ్య వంతులైన పురుషులు అయితే మూడు నెలలకు ఒకసారి స్త్రీలు అయితే నాలుగు నెలలకు ఒకసారి రక్తదానం చేయవచ్చన్నారు. రక్తదానం పై విద్యార్థులకు ఉన్న అపోహలను నివృత్తి చేశారు. జంతుశాస్త్ర విభాగాధిపతి డాక్టర్ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ రక్తదానం చేస్తే నీరసించిపోతామని, బలహీనపడిపోతామని భయంతో రక్తదానం చేయడానికి వెనుకడుగు వేస్తున్నరన్నారు. ఒక వ్యక్తి తన జీవిత కాలంలో 168సార్లు రక్తదానం చేయవచ్చన్నారు. చెడు అలవాట్లు ఉన్నవారు, హెపటైటిస్, బీపీ, హెచ్ఐవీ, రక్తపోటు అధికంగా ఉన్నవారు రక్తదానం చేయడానికి అనర్హులన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సూర్యనారాయణరెడ్డి, రామకృష్ణ, సుధాకర్‌రెడ్డి, బడేసాహెబ్, నీతమ్మ, కౌసల్యదేవి, రామన్న, నాగరాజారెడ్డి, వరలక్ష్మి, రవికుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

# యాగంటి ఆలయంలో హుండీ లెక్కింపు



**బనగానపల్లె, అక్టోబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరసా ్వమి దేవస్థానంలో మంగళవారం హుండీ లెక్కింపును తనిఖీ అధికారి పి.హరిచంద్రారెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి బి.చంద్రుడు మరియు యాగంటిపల్లె ఉపసర్పంచ్ బండి మౌలీశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. తొమ్మిది నెలల 24 రోజులకు చెందిన ఈ హుండీ లెక్కింపులో రూ.44,25,787లు వచ్చినట్లు బంగారు, వెండి రాలేదని తెలియజేశారు. అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, ఆలయ సిబ్బంది ప్రసాద్, రమేష్, సేవకులు, పోలీస్ అధికారులు, కెనరా బ్యాంకు సిబ ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం స్వాదీనం నిందితుడు అరెస్టు



**కోవెలకుంట్ల, అక్టోబరు 29,ప్రభాతవార్త :** కోవెలకుంట్ల పట్టణంలోని బస్టాండు దగ్గర కలుగొట్లకు చెందిన రవీంద్రనాదరెడ్డి అనే వ్యక్తి అక్రమ మద్యం తరలిస్తుండగా దాడి చేసి అరెస్టు చేశామని యస్ఐ మల్లికార్జునరెడ్డి చెప్పారు. రాబడిన సమాచారము మేరకు 73మద్యం బాటిల్స్, 180యంయల్ కలిగిన వాటిని స్వాదీనము చేసుకున్నట్లు చెప్పారు. అతనిని అరెస్టు చేసి కోర్టులో హాజరు పరచామని చెప్పారు.

# రక్తదానం పై విద్యార్థులకు అవగాహన

**బనగానపల్లె, అక్టోబర్29, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణ శివార్లలోని రవ్వలకొండ సమీపంలోని ఏపీ మోడల్ స్కూల్ నందు రెడ్‌క్రాస్ సొసైటీ తరుపున స్కూల్ ఎస్ఎంసీ చైర్మన్ మరియు బనగానపల్లె మండల రెడ్‌క్రాస్ చైర్మన్ ఎస్.సైపుల్లా ఆధ్వర్యంలో పదవ విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులకు రక్తదానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైపుల్లా మాట్లాడుతూ రక్తదానం ప్రాణదానంతో సమానమని, ప్రమాదాల్లో గాయపడిన వారికి రక్తదానం చేయడం వల్ల వారి ప్రాణాలను కాపాడినవారమవుతామన్నారు. అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిసరాలు అపరిశుభ్రంగా ఉంటే వివిధ రకాల వ్యాధులు వచ్చే అవకాశం ఉందని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి, రెడ్‌క్రాస్ మెంబర్స్ హనుమంతు, జాహీర్ బాషా, ఈసీ మెంబర్ నాగసురేంద్ర గౌడ్, సోషల్ వర్కర్ మహమ్మద్ రఫీ, స్కూల్ ఎస్ఎంసీ మెంబర్స్ దాదాపీర్, పరమేశ్వరుడు, కో ఆర్డినేటర్ రాజునాయక్ మరియు ప్రిన్సిపాల్ సిహెచ్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక

**తుగ్గలి,అక్టోబరు 29,ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు సంధ్యానాయక్ తెలిపారు. ఈ నెల 22న జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్‌లో విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచి అండర్-14విభాగంలో 9వ తరగతి విద్యార్థులు రంజిత్,సమీరాలు,అండర్-17 విభాగంలో 9వ తరగతి విద్యార్థి అరుణ్‌కుమార్ స్టాండ్ బాయ్‌గా రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికవడం జరిగిందన్నారు. ఎంపికైన విద్యార్థులు నవంబరు 7 నుండి 9వ తేదీ వరకు పల్నాడు జిల్లా కారంపూడిలో జరుగనున్న రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారన్నారు. విద్యార్థులను జిల్లాస్థాయిలో ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యేలా తీర్చిదిద్దిన వ్యాయామ ఉపాధ్యాయుడు సంధ్యానాయక్‌ను హెచ్ఎం బాబురావుతో పాటు పలువురు ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజమోహన్, శీను,సుధాకర్, దాసునాయక్,నారాయణ,రంగా,రజాక్,భాస్కర్,సౌభాగ్య, సుకుమార్,చాంద్‌భాషా,రిజ్వాన్‌లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# చెరువు కబ్జాపై ఎందుకు నోరు మెదపడం లేదు..!

**:- అధికారులను అడ్డుకున్న పాండవగల్లు గ్రామస్తులు**

**ఆదోని,అక్టోబరు 29,ప్రభాతవార్త**

చెరువు కబ్జాపై అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదని పాండవగల్లు గ్రామస్తులు అధికారులపై మండిపడ్డారు. మంగళవారం మండల పరిధిలోని పాండవగల్లు గ్రామంలో మద్యాహ్నం భూ రీసర్వేపై గ్రామసభ కార్యక్రమం చేపట్టారు. భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను స్వీకరించడానికి రెవెన్యూ శాఖ అధికారులు తహశీల్దార్ శివరాములు,డిప్యూటీ తహశీల్దార్ పెద్దయ్య,సిబ్బంది హాజరయ్యారు. అయితే గ్రామ ప్రజలందరు కూడా కబ్జాకు గురైన పెద్దచెరువు సమస్యను పరిష్కరించాలని అధికారులను అడ్డుకున్నారు. చెరువు సమస్య పరిష్కారానికి అధికారులు ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని నిలదీశారు. చెరువు కబ్జాకు గురికావడంతో ప్రజలు తీవ్రమైన తాగునీటి ఇబ్బంది ఎదుర్కొంటున్నామన్నారు. రీసర్వేలో కూడా చెరువును కబ్జాదారుడిపై ఉందని చూపించడం దుర్మార్గమని ఇది ముమ్మాటికి అధికారుల నిర్లక్ష్యమా..లేక అవినీతినా..అనేది తేల్చాలని తహశీల్దార్‌ను ప్రశ్నించారు. స్పందించిన తహశీల్దార్ శివరాములు సమస్య పరిస్కారానికి కృషి చేస్తానని తమ సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లయితే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దచెరువు సాధన కమిటీ కన్వినర్ తాహెర్‌వలి,సభ్యులు వెంకటేష్,రామదాసు,ఇస్మాయిల్,రామాంజనేయులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైక్లింగ్‌లో వైపిపి ఎం విద్యార్థులకు తృతీయ స్థానం

**ఆళ్లగడ్డ, అక్టోబర్ 29, ప్రభాతవార్తః** రాష్ట్రస్థాయి 68వ ఎస్ జి ఎఫ్ సైక్లింగ్ పోటీల్లో కర్నూలు జిల్లా జట్టు నుండి ఆళ్లగడ్డ వై పి పి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు తృతీయస్థానం సాధించారు. ఈనెల 26, 27, 28 తేదిల్లో కృష్ణా జిల్లా నున్నాలో నిర్వహించిన అండర్-17 బాలికల విభాగంలో కర్నూలు జిల్లాస్థాయి సైక్లింగ్ జట్టులో వై పి పి ఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎం అనిత తృతీయ స్థానం సాధించారు. అలాగే బాలుర విభాగంలో ఎస్‌కె మాలిక్ కూడ తృతీయ స్థానం సాధించారు. ఈక్రీడాకారులను పాఠశాల పూర్వ విద్యార్థి రిటైర్డు జడ్జి శివప్రసాద్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీర రాఘవయ్యలు అభినందించారు. అనంతరం క్రీడాకారులకు మెడల్స్ ప్రధానం చేసి సన్మానించారు. పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు యువి శేషారెడ్డి, బాబు, అబ్దుల్ రహీం, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్‌ఫెయిర్‌లో ప్రతిభ కనపరచిన వెల్దుర్తి గురుకులం విద్యార్థినీలు



**వెల్దుర్తి,అక్టోబర్29,ప్రభాతవార్త :** డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం డోన్ కళాశాలలో జరిగిన జోనల్ లెవల్ సైన్స్ ఫెయిర్‌లో వెల్దుర్తి గురుకులం విద్యార్థినీలు పాల్గొని తమ ప్రతిభ కనపరిచారు.గణితం విభాగం నందు సీనియర్స్ గణితపార్కు అనే ఎగ్జిబిట్‌ను పదోతరగతి బి.దివ్యబాయి,సీనియర్ ఎంపిసి జి.శ్రావణి ప్రదర్శించి రెండో స్థానమును సాధించారు.విజ్ఞానశాస్త్ర విభాగంలో వెహికల్ ప్రొటక్షన్ కవర్ అను ఎగ్జిబిట్‌ను పదోతరగతి నుంచి కె.మహిత,తొమ్మిదో తరగతి నుంచి సి.గాయత్రిలు ప్రదర్శించగా ప్రథమస్థానం దక్కించుకున్నారు.ఇన్‌ఫర్మేషన్ అండ్ కమ్యూనికేష్ టెక్నాలజి విభాంలో డ్రోన్ టెక్నాలజిని జూనియర్ బైపిసి నుంచి నిత్యశ్రేయ,ఆర్.జ్యోత్స్నలు ఎగ్జిబిట్‌ను ప్రదర్శించి ప్రథమస్థానం దక్కించుకున్నారు.నాలుగు ఉమ్మడి జిల్లాలు అయిన కర్నూలు,కడప,చిత్తూరు,అనంతపురం జిల్లాల నుంచి వచ్చిన 73 ఎగ్జిబిట్‌ల నుంచి మూడు విభాగాలలో వెల్దుర్తి గురుకుల విద్యార్థినీలు విజయం సాధించడంతో గైడ్‌టీచర్లు కె.రాజమ్మ,జి.సౌజన్య,సి.జ్యోతి ప్రసూన,వై.మణి,విద్యార్థినీలను ప్రిన్సిపాల్ లక్ష్మీప్రసూన,డిసిఓ శ్రీమతి డాక్టర్.ఐ.శ్రీదేవి అభినందించారు.

# పట్టణ ప్రజలకు మెరుగైన సదుపాయాలు కల్పిస్తాం

**: పురపాలకలో డంపుయార్డు పరిష్కారానికి కృషి**



**ఆత్మకూరు,అక్టోబర్29,ప్రభాతవార్త:** పట్టణ ప్రజలకు డంపుయార్డు సమస్య పరిష్కరించి మౌలిక సదుపాయాలు కల్పిస్తామని పురపాలక సంఘం చైర్మన్ మారుప్ ఆసియా, మున్సి పల్ కోఆప్షన్ సభ్యులు ఎం.ఎ.రషీద్‌లు పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మున్సి పల్ కార్యాలయంలో చైర్మన్ అధ్యక్షతనంలో 13అంశాలపై అత్యవసర కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సి లర్ల ముందు ప్రవేశపెట్టిన అజెండాలలో 12అంశాలను కౌన్సిల్ తీర్మానం చేసిందన్నారు. నంద్యాల టర్నింగ్‌లో డివైడర్‌కు రోడ్డు మధ్యలో బటర్‌ప్లై విద్యుత్‌దీపాలు ఏర్పాటు చేస్తూ విద్యుత్ కాంతులతో పట్టణ ప్రజలకు అన్ని విదాలుగా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అభివృద్ధి పనులు చేపట్టే విదంగా ముందుకు వెళ్తామని అన్నారు. పట్టణ ప్రజలకు డ్రైనేజి కాలువలు అంతర్గత సీసీరోడ్డు, విద్యుత్ దీపాలు, విద్యుత్ స్తంబాలు పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక శ్రద్ద తీసుకొని పట్టణ ప్రజలకు అన్ని విదాలుగా కృషి చేస్తామని సూచించారు. ఈ సమావేశంలో మున్సి పల్ కమీషనర్ రమేష్‌బాబు, మేనేజర్ ఆర్ఐ నాగబ్రహ్మం, మున్సి పల్ వైస్ చైర్మన్ రాజగోపాల్, వార్డు కౌన్సి లర్లు సుగుణమ్మ, పాణ్యం పార్వతి, లక్ష్మమ్మ, కైరూన్ బి, గౌస్‌లాజం, యూనిస్, మారుబోతుల విజయ్, రంగస్వామి, మున్సి పల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కుబ్రామస్జీదు ఏరియాలో కుక్కల బెడద నుంచి కాపాడండి

**ఆత్మకూరు,అక్టోబర్29,ప్రభాతవార్త:**

పట్టణంలోని కుబ్రామస్జీదు ఏరియాలో కుక్కల బెడద నుంచి కాపాడాలని కాలనీ వాసులు అమానుల్లా, కాలనీ వాసులు పురపాలక కమీషనర్ రమేష్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ కుబ్రామస్జీదు పరిసరా ప్రాంతాలలో 15 కుక్కలు సంచరిస్తూ స్కూలుకు వెళ్లే పిల్లలకు, అటూగా వెళ్లే పెద్దలకు, మస్జీదుకు వెళ్లాలంటే కుక్కల బెడద నుంచి భయందోళనగా ఉందన్నారు. ఈ కుక్కల బెడద నుంచి కాపాడాలని పురపాలక కమీషనర్‌కు విన్నవించారు. కుబ్రామస్జీదు చివరి సెంటర్‌లో చెత్త బండి రావడం లేదని చెత్తవేయడానికి ఇబ్బందులు పడుతున్నామని చెత్తబండిని పంపాలని కోరారు. వీరి వెంట కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సర్వేయర్‌పై సబ్‌కలెక్టర్‌కు రైతులు ఫిర్యాదు

**- తప్పకుండా చర్యలు తీసుకుంటామన్న సబ్‌కలెక్టర్**

**రచ్చుమర్రి(మంత్రాలయం),అక్టోబర్ 29,ప్రభాతవార్త:** మండల పరిధిలోని రచ్చుమర్రి గ్రామ సర్వేయర్ కిరణ్‌పై గ్రామానికి చెందిన అనేకమంది రైతులు మంగళవారం సబ్‌కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కు ఫిర్యాదు చేశారు.గ్రామంలో భూములను రీ-సర్వే చేసిన సమయంలో రైతులకు సమాచార ం ఇవ్వకుండా తనకుతానే రీ-సర్వే నిర్వహించి తనకు నచ్చినవారికి అన్‌లైన్‌లో ఎక్కువగా భూములను నమోదుచేశారని తెలియజేశారు.ఇందుకుగాను అమాయక రైతులనుండి సుమారు రూ.10 లక్షలు అక్రమంగా వసూలుచేసి సంపాదించుకున్నట్లు పేర్కొన్నారు.గ్రామంలో సుమారు 3636 మందిరైతులకు చెందిన మొత్తం 575 సర్వే నంబర్‌లలో 4488 ఎకరముల భూమిని రెవిన్యూ అధికారులు రీ-సర్వే నిర్వహించారు.రీ-సర్వే నిర్వహించే సమయంలో ప్రతిరైతుకు సమాచారం అందించి పొలంలో రైతుల సమక్షంలో రీ-సర్వే నిర్వహించాలని అప్పటి ప్రభుత్వం ఆదేశించింది.అయితే రెవిన్యూ అధికారులు మాత్రం ప్రభుత్వ నిబంధనలు తుంగలోతొక్కి ఇష్టానుసారంగా రీ-సర్వే చేశారు.ఈ సమయంలో గ్రామ సర్వేయర్ రైతులకు ఎటువంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా తనకు నచ్చినవిధంగా రీ-సర్వే చేశారన్నారు.రైతులవద్దనుండి అక్రమంగా రూ.లక్షల వసూలుచేసినట్లు రైతులు సబ్‌కలెక్టర్‌కు తెలియజేశారు.గ్రామ సర్వేయర్ చేసిన అక్రమాలకు రైతుల భూముల వివరాలు సక్రమంగా లేకపోవడంతో రైతులు బ్యాంకు ఋణాలకు నోచులేదన్నారు.విస్తీర్ణం,జాయింట్ ఎల్‌పిఎంలు,పొలంగట్ల సమస్యలు ఉండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడినట్లు సబ్‌కలెక్టర్ దృష్టికి తెలిపారు.అక్రమాలకు పాల్పడిన గ్రామసర్వేయర్ కిరణ్‌ను విధులనుండి తొలగించాలని గ్రామరైతులు సబ్‌కలెక్టర్‌ను కోరారు.తప్పకుండా గ్రామసర్వేయర్‌పై చర్యలు తీసుకుంటామని సబ్‌కలెక్టర్ రైతులకు హామీ ఇచ్చారు.

# బందోబస్తు మధ్య గ్రామైఖ్య సంఘం విఓఏ ఎన్నికలు

**: ఎమ్మెల్యే వర్గానికి చెందిన సుమలత గెలుపు**



**జూపాడుబంగ్లా, అక్టోబర్ 29,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన జూపాడుబంగ్లాలోని అరుణోదయ గ్రామైఖ్య సంఘం విఓఏ ఎన్నికలు భారీ బందోబస్తు మధ్య మంగళవారం ప్రశాంతంగా ముగిశాయి. జూపాడుబంగ్లాలో అరుణోదయ, కీర్తి, కాశనగర్, చామంతి గ్రామైఖ్య సంఘాలున్నాయి. వీటి పరిధిలో 155 పొదుపు సంఘాలు ఉన్నాయి. శ్రీనిధి రుణాల వసూళ్లలో గోమాల్‌కు పాల్పడిన విఓఏ జ్యోతిపై విచారణ చేయాలని అక్టోబర్ నెలలో పొదుపు మహిళలు ఎపి దేగలయ్య,ఏపిఎం అంబమ్మ, శ్రీనిధి మేనేజర్ శ్రీనివాసులు సమక్ష్యంలో మొరపెట్టుకున్నారు. శ్రీనిధి రుణాల వసూళ్ల గోల్‌మాల్ పై విచారణ చేయడంలో అధికారులు జాప్యం చేయడంతో పొదుపు మహిళలు వివిధ రూపాల్లో ఆంధోళన చేయడం, ఈ విషయంపై మహిళలు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు స్థానిక అధికారులు జ్యోతి పై విచారణ చేపట్టారు. విఓఏ జ్యోతి రూ. 4,51,762 లు మహిళల సొమ్మును తమ బంధువులు తీసుకున్న పొదుపు రుణాలకు జమ చేసినట్లు అధికారులు నిగ్గు తేల్చారు. దీంతో ఏపిఎం అంబమ్మ జ్యోతిపై క్రిమినల్ కేసు నమోదు చేయించి, శ్రీనిధి రుణాల వసూళ్లలో గోల్‌మాల్‌కు పాల్పడిన సొమ్ము రికవరీ చేయడంతో పాటు విఓఏ జ్యోతిని విధుల నుండి తొలగించిన విషయం తెలిసిందే. దీంతో అధికారులు కొత్తగా విఓఏ నియామకం కోసం నోటిఫికేషన్ విడుదల చేశారు. ఎమ్మెల్యే వర్గం, బైరెడ్డి వర్గాలకు చెందిన వారు విఓఏ ఎన్నికలో పోటీపడడం, ఎన్నిక నిర్వహించినపుడల్లా జ్యోతి రచ్చరచ్చ చేయడంతో అధికారులు చేసేది ఏమిలేక వాయిదా వేయడం జరిగింది. తాజాగా మంగళవారం స్థానిక వెలుగు కార్యాలయంలో పోలీసు బందోబస్తు మధ్య విఓఏ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 48 పొదుపు గ్రూపులకు చెందిన ఫస్టు లీడర్లు, సెకండ్ లీడర్లు పాల్గొనాల్సి వుండగా 36 గ్రూపులకు చెందిన 51 మంది సభ్యులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే వర్గం తరుపున పోటి చేసిన సుమలతకు 45 మంది, బైరెడ్డి వర్గం తరుపున పోటి చేసిన క్రిష్ణ కుమారికి 6మంది చేతులు ఎత్తి మద్దతు తెలిపారు. దీంతో ఎమ్మెల్యే వర్గం తరుపున సుమలతను విఓఏగా ఎన్నికైనట్లు అధికారుల సమక్ష్యంలో 10 మంది ఈసి సభ్యులు, 5 మంది ఓబిలు ప్రకటించారు. ఈ ఎన్నిక ప్రశాంతంగా ముగియడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఏపిఎం అంబమ్మ, ఎస్ఐ లక్ష్మినారాయణ, 2 ఏఎస్ఐలు, హెడ్‌కానిస్టేబుళ్లు,పోలీసులు,మహిళా పోలీసులు, వెలుగు సిసిలు రమణ, గాంధీ, నాయక్, విజయలక్ష్మి,మండల మహిళా సమైఖ్య అధ్యక్షురాలు లావణ్య పాల్గొన్నారు.

# దీపావళి జ్యోతులు ప్రతి ఇంట్లో వెలగాలి

**క్రిష్ణగిరి,అక్టోబర్29,ప్రభాతవార్త**

దీపావళి జ్యోతులు ప్రతి ఇంట్లో వెలగాలి అని త్రైతసిద్దాంత ప్రబోదకులు అన్నారు.మంగళవారం రోజు మండల పరిదిలోని బాపనదొడ్డి గ్రామంలో త్రైతసిద్దాంత ప్రబోదసేవా సమితి హిందు జ్ఞానవేదిక డోన్ కమిటీ అధ్యక్షులు నాగరాజు అన్నారు.గ్రామంలో భగద్గీత ను గురించి ప్రచారం చేశారు.ప్రతి ఇంట్లో దీపాలు వెలిగించి అందరి జీవితాల్లో వెలుగు నింపాలన్నారు.గురువు తనకు తెలిసిన విషయాలను అందరికి తెలియపరిచి ఛైతన్య పరు స్తారన్నారు.అందరు తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలి అని సూచించారు.ఈ కార్య క్రమంలో గ్రామస్తులు,ప్రభోద కమిటీ సభ్యులు పాల్గోన్నారు.

# బాలిక అదృశ్యం



**పెద్దకడుబూరు,అక్టోబరు 29,ప్రభాతవార్త :** మండల పరిధిలో నాగలాపురం గ్రామానికి చెందిన బాలిక అదృశ్యం అయినట్లు ఎస్ఐ నిరంజన్‌రెడ్డి మంగళవారం విలేకర్లకు తెలిపారు. బాలిక సోదరుడు దిబ్బనదొడ్డి శ్రీహరి ఫిర్యాదు మేరకు బాలిక సోమవారం రాత్రి 7గంటల సమయంలో బహిర్భూమికి వెళ్లి వస్తానని చెప్పి తిరిగి ఇంటికి రాలేదని చుట్టుపక్కల వ్యక్తులను విచారించినా ఆచూకీ తెలియకపోవడంతో బాలిక అదృశ్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. బాలిక సోదరుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతిని అధికారికంగా నిర్వహించాలి

**:- ఆంధ్రప్రదేశ్ జాతీయ సంగొళ్లి రాయన్న సేవ ప్రధాన కార్యదర్శి బత్తిన కిరణ్ కుమార్**



**తుగ్గలి,అక్టోబరు 29,ప్రభాతవార్త :** నవంబరు 18న జరుగనున్న శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ జాతీయ సంగొళ్లి రాయన్న సేవ ప్రధాన కార్యదర్శి బత్తిన కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నంద్యాల పార్లమెంట్ సభ్యులు బైరెడ్డి శబరిని మర్యాద పూర్వకంగా కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురువల ఆరాధ్యదైవమైన శ్రీశ్రీశ్రీ భక్త కనకదాసు జయంతి వేడుకలను కర్నూలు నగరంలో అత్యంత వైభవంగా నిర్వహించాలన్నారు. భక్త కనకదాసు జయంతి రోజున ప్రభుత్వ కార్యాలయాలు సెలవుదినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తవుడి శీను,రంగస్వామి, తడగనపల్లె లాలు,పెద్దపాడు శివనారాయణ,పురుషోత్తం, శివయ్య, రాంకుమార్,డాక్టర్ మద్దిలేటి,మాదాసి కురువ డైరెక్టర్ ఈశ్వరయ్య,నాగరాజు,చంద్రశేఖర్,మనోహర్, రామాంజనేయులు,నాగరాజు,ఉంచాలా సుధాకర్ తదితరులు పాల్గొనా న్నరు.

# టిడిపి సభ్యత్వం..ఓ భరోసా..

**:- టిడిపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు**

**తుగ్గలి,అక్టోబరు 29,ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ప్రతి కుటుంబానికి ఒక భరోసానిస్తుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు తిరుపాల్‌నాయుడు పేర్కొన్నారు. ముక్కెళ్ల గ్రామంలో టిడిపి పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని సర్పంచ్ గౌరవ సలహాదారుడు రామచంద్ర,మునెప్పలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా తిరుపాల్‌నాయుడు మాట్లాడుతూ తెదేపా పార్టీ సభ్యత్వాన్ని ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరు తీసుకోవచ్చునని అన్నారు. వాట్సప్ ఆన్‌లైన్‌లో తీసుకుని డిజిటల్ ప్లాట్‌ఫాం ద్వారా చెల్లింపులు చేయవచ్చునని అన్నారు. టిడిపి సభ్యత్వం ప్రతి కుటుంబానికి రక్షణ లాంటిదని కుటుంబ పెద్ద మరణిస్తే ఆ కుటుంబానికి భీమా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాతన మైరాముడు,ముక్కెళ్ల బొజ్జన్న,ఫీల్డ్ అసిస్టెంట్ మునెప్పతో పాటు పలువురు పాల్గొన్నారు.

# పి కోటకొండలో పొలం పిలుస్తుంది..

**దేవనకొండ,అక్టోబరు 29,ప్రభాతవార్త**

మండల పరిధిలోని పి కోటకొండ గ్రామంలో వ్యవసాయాధికారి సిహెచ్ సురేష్‌బాబు అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఓ సురేష్‌బాబు మాట్లాడుతూ మిరప పంట నందు పసుపు,నీలం,తెలుగు జిగురు అట్టలు అతికించాలని దీని ద్వారా తెల్ల,పచ్చ దోమ,వైరస్ తెగుళ్లను సగభాగం తగ్గించుకోవచ్చన్నారు. అలాగే లింగాకర్షక బుట్టలు పెట్టుకోవాలన్నారు. వీటి ద్వారా పురుగు ఉధృతిని తగ్గించుకోవచ్చని దీని ద్వారా పంట పెట్టుబడి తగ్గి అధిత దిగుబడి సాధించవచ్చని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఏఈఓలు అబ్దుల్ సలాం,మల్లికార్జున,విఏఏ భీమన్న,విహెచ్ఏ లింగేశ్వరయ్య,పి కోటకొండ గ్రామ రైతులు చిట్యాల రామాంజిని,ఎర్రబాటి కౌలుట్ల,రంగన్న, రంగస్వామి,రమేష్,మధు,రాజు,హరి తదితరులు పాల్గొన్నారు.

# అనుమానిత ఇళ్లలో పోలీసుల సోదాలు



**ఎమ్మిగనూరు,అక్టోబర్ 29,ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని అనుమానిత ఇళ్లలో మంగళవారం పోలీసులు సోదాలు నిర్వహించారు. డిఎస్‌పి ఉపేంద్రబాబు ఆధ్వర్యంలో నలుగురు సిఐలు,నలుగురు ఎస్ఐలు,38మంది పోలిస్ సిబ్బ ందితో పట్టణంలోని శక్తినగర్ కాలనీలో ఈసోదాలు చేశారు.ప్రతిఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు.మత్తుపదార్థాలు,నాటుసారా,లిక్కర్ తదితర పదార్థాలు ఉన్నాయి అన్న సమాచారం మేరకు ఈ సోదాలు చేశారు.ఈ సందర్భంగా డిఎస్‌పి మాట్లాడుతూ కాలనీలో రౌడీషీటర్‌ల కదలికలు,వారు చేస్తున్న పనుల వివరాలను సేకరించినట్లు తెలిపారు.కాలనీలో ఎటువంటి అక్రమ, అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడరాదన్నారు.పిల్లలను ఉన్నత చదువులను చదివించుకోవాలన్నారు. కాలనీల్లో ఎవరైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు.

# జీవనశైలి మార్పులతోనే బ్రెయిన్ స్ట్రోక్స్

**- వరల్డ్ స్ట్రోక్ డే 224 - డా. చల్లపల్లె బాబురావు**



**కరూ ్నలు హస్పిటల్, అక్టోబర్ 29, ప్రభాతవార్తః** బ్రెయిన్ స్ట్రోక్ అనేది సమాజంలో మరణాలకు సంబంధించి రెండవ ముఖ్య కారణం. ప్రతి సంవవత ్సరం 18 లక్షల మంది స్ట్రోక్ బారిన పడుతున్నారు. మన భారతదేశంలో లక్ష మందికి 145 మంది బ్రెయిన్ స్ట్రో ్టక్ బారిన పడుతున్నారు. ప్రతి నిమిషానికి ముగ్గురు బ్రెయిన్ స్ట్రో ్టక్ బారిన పడుతున్నారు. స్ట్రో ్టక్ గురించి అవగాహన కల్పించడానికి ప్రపంచ స్ట్రోక్ సంస్థ అక్టోబర్ 29న స్ట్రాక్ దినోత ్సవాన్ని జరుపుకుంటున్నారు. ఒకప్పుడు 50 సంవత ్సరాలు దాటిన వారు బ్రెయిన్ స్ట్రోక్‌కు గురయ్యేవారు. ఇప్పుడు 20 నుంచి 35 ఏళ్ళ మద్య వయసు వారు స్ట్రోక్‌కు గురయి చికిత్స కోసం వస్తున్నారు. మధ్య వయసు వారు పక్షవాతానికి గురవడంతో వారి కుటుంబాలు ఆర్థికంగా చిన్నాభిన్నం అవుతున్నాయి. పక్షవాతానికి కారణాలు యువత ఎక్కువగా స్ట్రోక్‌కు గురికావడానికి ప్రధాన కారణం స్మోకింగ్, అల్కాహాలు (పొగతాగడం, మద్యం సేవించడం) కొంత మందిలో పుట్టుకతోనే జను ్యపరమైన లోపాల కారణంగా రక్తం గడ్డకట్టి గుణం ఉండి పక్షవాతం రావచ్చు. అన్యూరిజం వంటి రక్తనాళాల గోడలు బలహీనంగా ఉండడం వల్ల పక్షవాతం రావచ్చును.

**స్ట్రోక్ నిర్థారించడం ఎలాః** స్ట్రోక్ అనేది అత్యవసరపరిస్థితి కనుక స్ట్రోక్ యొక్క రోగ నిర్ధారణ వేగంగా జరగాలి. మరియు ఎలాంటి రకమైన స్ట్రోక్ వచ్చిందో తెలుసుకోవడం తప్పనిసరి దాని కోసం సిటి స్కాన్, ఎంఆర్ఐ, బ్రెయిన్ వంటి పరీక్షలు అవసరం అవుతాయి. స్ట్రోక్ వచ్చిన తరువాత మొదటి 4, 5 గంటలు అత్యంత కీలకం.

**చికిత్స విధానాలుః** చికిత్స యొక్క విధానం స్ట్రోక్ రకంపై అధారపడి ఉంటుంది. రక్తనాళంలో అడ్డంకుల వల్ల వచ్చే (స్ట్రోక్‌లో) (ఇస్కిమిక్ స్ట్రోక్) థ్రాంబో లైటిక్ థెరపి, మెకానికల్ థ్రాంబెక్టమి వంటివి ఉంటాయి. ఇలాంటి ట్రీట్‌మెంట్ వల్ల తొందరగా సాధారణ స్థితికి వచ్చే అవకాశం ఉంటుంది.

# ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవాన్ని విజయవంతం చేయండి

**వెల్దుర్తి,అక్టోబర్29,ప్రభాతవార్త**




ఈనెల31న నిర్వహించే ఏఐటియుసి 104వ వ్యవస్థాపక దినోత్సవానికి కార్మికులు ఎక్కువ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని భవననిర్మాణ కార్మికసంఘం జిల్లా,మండల అధ్యక్షులు జి.నాగమద్ద ్యయ్య,మాధవస్వామి అన్నారు.ఈ సందర్భంగా వారు స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో మంగళవారం కార్మికులతో సమావేశం నిర్వహించారు.వారు మాట్లాడుతూ కార్మికుల ప్రయోజనంకై అహర్నిశలు పాటుపడేది సిపిఐ అనుబంధ సంఘం ఏఐటియుసి అన్నారు.ఈ కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మౌలాలి,హరి,అనిల్,రాఘవేంద్ర,అబ్ద ుల్లా తదితరులు పాల్గొన్నారు.

# సిఎం చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యం..!

**ఆదోని,అక్టోబరు 29,ప్రభాతవార్త :**

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతోనే రాష్ట్ర అభివృద్ది సాధ్యమని తెదేపా సీనియర్ నాయకులు ఉమాపతినాయుడు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో తెదేపా నాయకుడు ధనుసింగ్ ఆధ్వర్యంలో వైసిపి నుండి 15 కుటుంబాలు బోయ

# రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామ సభ

**బండిఆత్మకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్తః** రైతుల భూ సమస్యలు పరిష్కరించేందుకే గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎమ్మార్వో దోని అల్‌ఫ్రేడ్ అన్నారు. మండలంలోని పరమటూరు గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ గత ప్రభుత్వంలో భూ సర్వే తప్పిదాలను పరిష్కరించేందుకే గ్రామ సభలు నిర్వహిస్తున్నామన్నారు. రైతులు భూ సమస్యలు ఈ గ్రామసభ ద్వారా తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. రైతుల నుండి మొత్తం 79 ఫిర్యాదులు వచ్చినట్లు తెలిపారు. ఆత్మకూరు సర్వే ఇన్‌స్పెక్టర్ రవీంద్రపాల్, మండల సర్వేయర్ పర్వీన్, సాయిబాబా రెడ్డి, మాధవరెడ్డి, వీఆర్ఓ మద్దిలేటి, సర్వేయర్ అరుణ్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# రాయలసీమలోని హంద్రీనీవా-ప్రకాశంలోని వెలుగొండ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**- హంద్రీనీవాకు రూ.2వేల కోట్ల నిధులు మంజూరు చేయాలి : సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**



**పత్తికొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త**
రాయలసీమలోని హంద్రీనీవా-ప్రకాశంలోని వెలుగొండ ప్రాజెక్టులకు ప్రాధాన్యత ఇవ్వాలని, హంద్రీనీవాకు రూ. 2వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఐ రాష్ట్ర బృందం పందికోన రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఈ బృందంలో రామకృష్ణతో పాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి రామచంద్రయ్య, డి జగదీష్, సిపిఐ జిల్లా కార్యదర్శి గిడ్డయ్య, అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, సీనియర్ నాయకులు సూర్యనారాయణరెడ్డి, కర్నూలు జిల్లా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి రాజాసాహెబ్, నబీరసూల్, అనంతపురం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రాజేష్‌గౌడ్‌లు సందర్శించారు. అంతకుముందు జొన్నగిరి చెరువును పరిశీలించారు. పందికోన రిజర్వాయర్ పరిశీలించి అక్కడ హంద్రీనీవా ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ వెనుకబడిన రాయలసీమలో హంద్రీనీవా ప్రాజెక్టు రూ. 6లక్షల ఎకరాలకు సాగునీరు, 30లక్షల మందికి తాగునీరు అందిస్తుందన్నారు. కరువు ప్రాంతంలో సస్యశ్యామలం చేసే అవకాశం ఉన్నా పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఇక్కడ తాగునీరు కూడా లేక ప్రజలు ఇబ్బందులు పడుతూ వలసలు పోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉత్తరాంధ్రలో పోలవరం, ప్రకాశం జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టు, రాయలసీమలో హంద్రీనీవా ప్రాజెక్టుకు ప్రభుత్వం మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రాబోయే బడ్జెట్ సమావేశంలో పూర్తిస్థాయిలో హంద్రీనీవాకు రూ. 2వేల కోట్లు మంజూరు చేయాలన్నారు. జిల్లాలో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేయాలంటే రూ. 245కోట్లు అవసరమని నివేదిక ఇచ్చారని వెంటనే అవసరమైన నిధులు ప్రభుత్వం మంజూరు చేయాలన్నారు. రెండ్రోజుల పాటు హంద్రీనీవా పరివాహ ప్రాంతం పరిశీలించి ముఖ్యమంత్రి, జలవనరుల శాఖ మంత్రికి సమస్యలపై నివేదిక ఇచ్చి నిధులు మంజూరు చేయాలని కోరతామన్నారు. ఈ బృందం వెంట సిపిఐ నాయకులు గురుదాస్, తుగ్గలి కార్యదర్శి సుల్తాన్, కారన్న, కౌలు రైతుసంఘం జిల్లా కార్యదరి ్శ తిమ్మయ్య, రైతుసంఘం నాయకులు పెద్దఈరన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి, గిడ్డయ్యగౌడ్, జోలాపురం కాసీ, పెద్దయ్య, నాగిరెడ్డి, సిపిఐ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్యాస్ వినియోగదారులు దీపం పథకాని సద్వినియోగం చేసుకోండి

**: గ్యాస్ కనెక్షన్ కలిగి ఉన్న ప్రతి తెల్లరేషన్‌కార్డుదారులు అర్హులు**



**ఆత్మకూరు, అక్టోబర్29, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన దీపం పథకాని గ్యాస్ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆత్మకూరు గౌరిశంకర్ గ్యాస్ ఏజెన్సీ నిర్వహకులు గంగాధర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీపం పథకానికి అర్హులైన వారు గ్యాస్ కనెక్షన్, తెల్లరేషన్ కార్డు, ఆధార్ నెంబరు గ్యాస్ కనెక్షన్‌కి లింక్ అయిన ఉండాలన్నారు. ఒకే కుటుంబంలో రెండు గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయో అందులో ఒక కనెక్షన్‌కి అర్హత ఉంటుందన్నారు. ఒక కుటుంబం అంటే హౌస్ హోల్డ్ మ్యాపింగ్‌లో ఒక కుటుంబంగా మ్యాప్ అయినవారన్నారు. ఆస్తులు, వాహనాలు కలిగినవారు, ఉద్యోగులు అనర్హులు అన్నారు. దీపం పథకం అర్హులైన వారికి నేరుగా సిలిండర్ బుకింగ్ చేసుకోగానే యాక్టివేట్ అయి వీరికి 48గంటలోగా సబ్సీడి డబ్బులు వారి అకౌంట్‌లో జమ అవుతాయన్నారు. అర్హత ఉండి సబ్సీడి రానివారు రాష్ట్ర ప్రజా ఫిర్యాదుల పరిష్కార విభాగం వారు దీనికి ఒక పోర్టల్ రూపొందిస్తున్నారని, ఈ పోర్టల్ ద్వారా మాకు రాలేదని దరఖాస్తు చేసుకుంటే వారి అభ్యర్థన పరిశీలించి అర్హులైనట్లయితే పథకంలో చేర్చడం జరుగుతుందన్నారు. ఏప్రిల్ 2025 నుంచి మార్చి 2026 వరకు కాలాన్ని మూడు బ్లాకులుగా విభజించారని, నాలుగేసి నెలలకు ఒక బ్లాక్ ఉంటుందన్నారు. టి బ్లాక్ లోను ఒక ఉచిత సిలిండర్ లభించడం జరుగుతుందన్నారు. మరింత సమాచారం కోసం గౌరి శంకర్ గ్యాస్ ఏజెన్సిని సంప్రదించాలని తెలిపారు.

# ఆర్‌డిఎస్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించాలి

**మాలపల్లి(మంత్రాలయం), అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మంత్రాలయం నియోజకవర్గ రైతుల జీవనాడి అయిన ఆర్‌డిఎస్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం నిధులు కేటాయించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్ అన్నారు. మంగళవారం మండలపరిధిలోని మాలపల్లి గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఆర్‌డిఎస్‌తో పాటు గుండ్రేవుల, వేదవతి నిర్మాణాలకు కూడా నిధులుమంజూరు చేయాలన్నారు. నియోజకవర్గంలో వలసలు అధికంగా ఉన్నాయన్నారు. వలసలు నివారించి ప్రజలకు ఉపాధి కల్పించాలని కోరారు. రైతులకు పెట్టుబడి సహాయ నిధిని విడుదల చేయాలన్నారు. ఆదోని పత్తి మార్కెట్‌లో దళారీ వ్యవస్థ అక్రమాలను అరికట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, లక్ష్మణ్ణ నాయక్, రాముునాయక్, దేవన్న, భాస్కర్, రుద్రప్ప, అన్వర్, అప్పారావు, బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

# వెలుగోడు మండల ఏఈఓగా అంజిత్ కుమార్‌రెడ్డి

**వెలుగోడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయశాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు గ్రామ వ్యవసాయ సహాయకులకు వ్యవసాయ విస్తరణాధికారిగా పదోన్నతి ఇచ్చారు. వెలుగోడు మండల అబ్దులాపురం గ్రామ వ్యవసాయ సహాయకులు అంజిత్‌కుమార్‌రెడ్డికి పదోన్నతిపై మోత్కూర్ హెడ్ క్వార్టర్ వెలుగోడు మండలానికి కేటాయిస్తు ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మీ ఉత్తర్వులు ఇచ్చారు. ఈమేరకు అంజిత్‌కుమార్ రెడ్డి వెలుగోడు మండలం వ్యవసాయ విస్తరణాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. పదోన్నతి పొందిన అంజిత్ కుమార్‌రెడ్డిని వెలుగోడు ఏఓ పవన్ కుమార్, ఏడి ఆంజనేయ మరియు సిబ్బంది అభినందించారు.

# ఆయుర్వేదంతోనే సంపూర్ణ ఆరోగ్యం

**పాములపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పాములపాడులోని ఆయుర్వేద వైద్యశాలలో మంగళవారం ఆయుర్వేద దినోత ్సవాన్ని వైద్యాధికారి సావిత్రి ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 29న ఆయుర్వేద దినోత ్సవాన్ని ప్రతిసంవత ్సరం జరుపుకోవడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈసందర్బంగా ఆయుర్వేద వైద్యాధికారి సావిత్రి మాట్లాడుతూ ఆయుర్వేదంతోనే సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చన్నారు. సాంప్రదాయ వైద్యవిధానంలో ఆయుర్వేదానికి అత్యంత ప్రాధాన్యత ఉందని తెలిపారు. ఆయుర్వేద దినోత ్సవాన్ని జాతీయ ఆయుర్వేద దినోత ్సవంగా జరుపుకుంటారని చెప్పారు. అన్నిరకాల వ్యాధులకు ఆయుర్వేదంలో చికిత్స ఉందని వివరించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఆయుర్వేద వైద్యశాలకు వచ్చి వైద ్యసేవలు పొందవచ్చని సూచించారు. ఈకార్యక్రమంలో ఆయుర్వేద కాంపొండర్ మహబూబ్ బాష, సిబ్బంది రవి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయికి దివ్యశ్రీ ఎంపిక పట్ల హర్షం

**కర్నూలు విద్య, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పాఠశాల స్థాయి ఆటల పోటీల్లో (ఎస్‌జిఎఫ్) అండర్-14 విభాగంలో నిన్న జరిగిన సైక్లింగ్ పోటీలలో మా మీదివేముల ఉన్నత పాఠశాల విద్యార్థిని టి దివ్యశ్రీ అనే అమ్మాయి మొదటి స్థానంలో నిలిచి జాతీయస్థాయికి మన ఆంధ్రప్రదేశ్ తరుపున ఎంపికైందని తెలియజేయడానికి సంతోషిస్తున్నామని నూతనంగా జిల్లా విద్యాశాఖాధికారిగా నియమితులైన శ్యామ్యూల్ పాల్‌కు ఈవిజయాన్ని సగర్వంగా అందజేస్తున్నామన్నారు. ఉత్తమ శిక్షణ ఇచ్చి దివ్యశ్రీ జాతీయస్థాయికి ఎంపిక కావడానికి తోడ్పడిన పిడి శేఖర్‌ను అభినందిస్తున్నట్లు పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసయాదవ్ తెలిపారు. డిఈఓ శ్యామ్యూల్‌పాల్ దివ్యశ్రీని శాలువ, పుష్పగుచ్చంతో సత్కరించి, హెచ్‌ఎం శ్రీనివాసయాదవ్, వ్యాయామా ఉపాధ్యాయులు శేఖర్‌ను అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉమా మహేశ్వర్‌రెడ్డి, ప్రశాంతి, లలితకుమారి, పుల్లయ్య, సుమిత్రాపాల్, ప్రాన్సిస్ రాఘవరెడ్డి, నాసర్ అలీ, ఉమాదేవి, రామమోహన్, సురేష్‌బాబు రత్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో కొరవడిన పర్యవేక్షణ

**-క్యూరింగ్ చేయకుండా గాలికివదిలేస్తున్న వైనం**
**-పట్టించుకోని హైవే అధికారులు**



**పాములపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో సంబంధిత అధికారుల పర్యవేక్షణ కొరవడింది. గుత్తేదారుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వెరసి నిర్మాణ పనులు నాసిరకంగా చేపడుతున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈకోవలోనే మండల కేంద్రమైన పాములపాడు నుండి చెలిమిల్ల గ్రామానికి వెళ్లె రహదారి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా సిమెంట్‌బెడ్‌ను వేసి క్యూరింగ్ చేయకుండా గాలికొదిలేశారు. ఆరురోజుల క్రితం కాం ట్రాక్టర్ సిమెంట్ బెడ్‌ను రహదారిపై నిర్మించగా ఇంతవరకు ఎలాంటి క్యూరింగ్ చేయకపోవడం గమనార్హం. సంబంధిత నేషనల్ హైవే అధికారులు జాతీయ రహదారి నిర్మాణ పనులను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రహదారి మార్గంలో అటువైపుగా వెళ్లె ప్రయాణికులు, వాహనచోదకులు సిమెంటు బెడ్ నిర్మాణం చూసి నవ్విపోదురుగాక మాకేంటి సిగ్గు అన్నట్టుగా నిర్మాణ పనులు జరుగుతున్నాయని విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో రహదారి నిర్మాణ పనులు పర్యవేక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**కాంట్రాక్టర్‌కు తెలియజేస్తాం - వైద్యనాధ్ నేషనల్ హైవే సైట్ ఇంజనీర్:** జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా పాములపాడు సమీపంలో ఏర్పాటు చేసిన సిమెంటుబెడ్ క్యూరింగ్ గురించి కాంట్రాక్టర్‌కు తెలియజేస్తాం. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి. క్షేత్రస్థాయికి వెళ్లి సిమెంట్ బెడ్‌ను పరిశీలించి క్యూరింగ్ అయ్యేలా చర్యలు చేపడతాం.

# భవనాలకు నిధులు కేటాయించండి



**ఆదోని, అక్టోబరు 29, ప్రభాతవార్త :** తహశీల్దార్, ఆర్డీఓ, సబ్ రిజిస్టర్ కార్యాలయ భవనాలకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి వాల్మీకి రాష్ట్ర రెవెన్యూ మరియు స్టాంపుల శాఖ మంత్రి సత్యప్రసాద్‌ను కోరారు. ప్రభుత్వ కార్యాలయాల భవనాలకు నిధులు కేటాయిస్తే పనులు ప్రారంభిస్తామని తెలిపారు.

# మెట్టభూములకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీళ్ళు ఇవ్వాలి

**- శివపురం, గోకవరం వద్ద వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలి : సిపిఎం**

**కొత్తపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్త:**
కొత్తపల్లి మండలంలోని మెట్ట భూములకు లిఫ్ట్ ఇరిగేషన్‌ల ద్వారా సాగునీళ్ళు ఇవ్వాలని చెరువులను నింపాలని, శింగరాజుపల్లి, గంగరేవు వాగు చెరువుకు సాగునీటి సంఘం ఎన్నికలు నిర్వహించాలని శివపురం, గోకవరం గ్రామాల వద్ద ఉన్న వాగులపై హై లెవెల్ బ్రిడ్జిలు నిర్మించాలని సిపిఎం పార్టీ మండల కన్వీనర్ ఎన్ సా ్వములు డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తపల్లిమండల తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నందికొట్కూరు ఎమ్మెల్యే జయసూర్యకు వినతిపత్రం అందజేశారు. ఈసందర ్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లి మండలంలో చెరువులు, లిఫ్ట్ ఇరిగేషన్లు ఉన్నప్పటికి ఎక్కువశాతం వర్షాలపైనే అధాపడి రైతులు వ్యవసాయం చేస్తున్నారు. కృష్ణానది నీళ్ల పక్కనే ఉన్నా మెట్ట భూములకు సాగునీరు అందడం లేదు. మండలంలో రైతులు ప్రతిసంవత ్సరం అతివృష్టి అనావృష్టి వల్ల తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొన్నారు. శివపురం, లింగాపురం గ్రామాల మధ్య ఉన్న పెద్దవాగు గోకవరం ఎదురుపాడు గ్రామాల మధ్య ఉన్న నల్లవాగుపై లో లెవెల్ బ్రిడ్జిలు ఉండడం వల్ల కొద్దిపాటి వర్షానికే వాగులు ఉధృతంగా ప్రవహిస్తు 12 గ్రామాలు చెంచుగూడెంలకు రాకపోకలు స్థంబించి ప్రజలు ఇబ ్బందులు పడుతున్నారన్నారు. శివపురం, సంగమేశ్వరం లిఫ్ట్‌ల ద్వారా మండలంలోని చెరువులను శివపురం, సంగమేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్లను ఫార్మర్స్ కమిటీల మేనేజ్‌మెంట్ నుండి ఇరిగేషన్ డిపార్టుమెంట్ మేనేజ్‌మెంట్ కిందికి తీసుకురావాలని శివపురం దళితుల భూములకు కొత్త డిసిలను ఏర్పాటుచేసి శివపురం లిఫ్ట్ ఇరిగేషన్ పథకం నీళ్లు ఇవ్వాలని సింగరాజు పల్లి, గంగరేగు వాగు చెరువుకు ఎన్నికలు నిర్వహించి సాగునీటి సంఘాన్ని ఏర్పాటు చేయాలని చెరువుకు మరమ్మత్తులు చేపట్టి పంట కాలువలు ఏర్పాటు చేయాలని శివపురం, గోకవరం గ్రామాల వద్ద ఉన్న వాగు వద్ద హైలెవెల్ బ్రిడ్జి నిర్మించాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి కే రాజేష్, నాయకులు పి నాగేష్, ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకుడు బొల్లు ప్రసాద్ బాబు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్టు విక్రయాలపై దాడులు

**- వానాలలో ఒకరు అరెస్టు**

**పాములపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని వానాల గ్రామంలో మంగళవారం పాములపాడు ఎస్ఐ సురేష్‌బాబు తమ సిబ్బందితో కలిసి బెల్టు విక్రయాలపై దాడులు నిర్వహించారు. గ్రామానికి చెందిన బాలప్పగారి రామకృష్ణుడు అనే వ్యక్తి తన ఇంటి వద్ద మద్యం విక్రయాలు చేపడుతుండగా అతని వద్ద నుండి 21 మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకొని సీజ్‌చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సురేష్‌బాబు పేర్కొన్నారు. అంతేకాకుండా బాలప్పగారి రామకృష్ణుడును అరెస్టు చేసినట్లు వెల్లడించారు.

# సచివాలయ సిబ్బంది సమయ వేళలు పాటించాలి

**పాములపాడు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** గ్రామ సచివాలయంలో పనిచేస్తున్న సచివాలయ సిబ్బంది సమయ వేళలు పాటించాలని ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిదిలోని తుమ్మలూరు, రుద్రవరం గ్రామ సచివాలయాలను ఎంపీడిఓ చంద్రశేఖర్ సందర్శించారు. ఈసందర్భంగా ఎంపీడిఓ చంద్రశేఖర్ సచివాలయాల్లో రికార్డులను తనిఖీ చేశారు. హాజరు రిజిష్టర్‌ను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది సమయస్ఫూర్తితో పనిచేయాలని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. వేళలు పాటించని సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

# కొలిమిగుండ్లలో కంపచెట్ల తొలగింపు

**కొలిమిగుండ్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన కొలిమిగుండ్లలోని ఎస్సీ కమ్యూనిటీహాల్ చుట్టుపక్కల విపరీతంగా ఉన్న కంపచెట్లను తొలగించి అపరిశుభ్రంగా ఉన్న పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని మానవహక్కుల పరిరక్షణ కమిషన్ నేషనల్ చైర్మన్ ఆర్.కె.కంబగిరి స్వామి కొలిమిగుండ్ల గ్రామ పంచాయతీ సెక్రటరీకి సిఫార్సు చేయడం జరిగింది. వెంటనే స్పందించిన కొలిమిగుండ్ల సర్పంచ్ శివరాముడు గ్రామ పంచాయతీ సెక్రటరీ వెంకటేష్ ఆర్.కె.కంబగిరి స్వామి ఆధ్వర్యంలో జేసీబీతో కంపచెట్లను తొలగించి అపరిశుభ్రంగా ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా చేశారు. అనంతరం స్థానిక ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించిన సర్పంచ్ శివరాముడు, సెక్రటరీ వెంకటేష్‌లకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# స్కూల్ గేమ్స్ పోటీలల్లో కోడుమూరు విద్యార్థుల ప్రతిభ

**కోడుమూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** ఇటీవల జరిగిన జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ పోటీలల్లో కోడుమూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రీడలల్లో అత్యంత ప్రతిభా పాటవాలను ప్రదర్శించి రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.తైమూర్ భాష తెలిపారు. అండర్ 14,17 లకు నిర్వహించిన కబాడీ, క్రికెట్ జిల్లా స్థాయి పోటీలల్లో తమ పాఠశాల విద్యార్థుల క్రీడలల్లో ప్రతిభను చాటారన్నారు. వీరిలో పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న రాఘవ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారన్నారు. అలాగే రాష్ట్ర స్థాయి కబాడీ పోటీలకు రాజశేఖరరెడ్డి అనే విద్యార్థి ఎంపికైయ్యారన్నారు. ఈ పోటీలలో విద్యార్థులకు రాష్ట్రా స్థాయికి ఎంపికకు కృషి చేసిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు బి.సురేంద్ర నాయుడులను పాఠశాల హెచ్.ఎం తైమూర్ భాషలతో పాటు పాఠశాల అధ్యాపక బృందం హర్షించారు. అలాగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికకు అర్హత సాధించిన విద్యార్థులను పాఠశాల అధ్యాపక బృందం అభినందించారు. గత రెండు దశాబ్దాల కాలంగా కోడుమూరు బాలుర పాఠశాలకు చెందిన విద్యార్థులకు క్రీడా నైపుణ్యం లేక జిల్లా స్థాయికి కూడా ఎంపిక కాని విద్యార్థులకు నేడు ఇక్కడున్న పి.ఇ.టి కృషి వల్ల క్రీడలల్లో కోడుమూరు సత్తాను చాటడం అభినందనీయమే అని చెప్పాలి.

# మల్లాపురం గ్రామంలో గ్రామ సభ

**గూడూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త :** గూడూరు మండలం మల్లాపురం గ్రామంలో మంగళవారం తాహాశీల్దార్ కె.రామాంజినేయులు ఆధ్వర్యంలో రీ సర్వేపై గ్రామ సభను నిర్వహించారు. ఈ సభల్లో పాల్గొన రైతులు వారి భూసమస్యల గురించి అధికారులకు వినతులను అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తాహాశీల్దార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం నిర్వహిస్తున్న రీ సర్వే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జరిగిన గ్రామ సభల్లో గ్రామంలోని 30 మంది రైతులు వారి భూ సమస్యల గురించి అధికారులకు విన్నవించారు. వీటిని తాము 30 రోజుల్లో పరిష్కరిస్తామని తాహాశీల్దార్ రైతులకు హామీచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్వేయర్ బాలునాయక్, మండల సర్వేయర్ ఖాజా భాషా, విఆర్వో జనార్దన్, టీడీపీ నాయకులు సుల్తాన్, నాగార్జునరెడ్డి, బోయ చిన్న దస్తగిరి, బోయ పెద్ద కాశిమన్న తదితరులు పాల్గొన్నారు.

# జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్‌గా ఏర్పాటు చేయాలి

**:- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ**

**తుగ్గలి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** మండల పరిధిలోని జొన్నగిరి చెరువును మినీ రిజర్వాయర్‌ను ఏర్పాటు చేసి ఆ గ్రామ రైతులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మంగళవారం జిల్లా కార ్యవర్గ సభ్యుడు నబీరసూల్, మండల అధ్యక్షుడు సుల్తాన్‌లతో కలిసి జొన్నగిరి చెరువును ఆనకట్ట కింద పొదలతో నిండి ఉన్న 266ఎకరాల భూమిని పరిశీలించి అక్కడి రైతులతో పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మాట్లాడుతూ హంద్రీనీవా కాలువను వెడల్పు చేయాలని హంద్రీనీవా ద్వారా చెరువులను నీటితో నింపి తాగు, సాగునీటి కష్టాలను తీర్చాలన్నారు. హంద్రీనీవా ద్వారా జిల్లాలో 80వేల ఎకరాలకు సాగునీరు ఇస్తామని ప్రభుత్వాలు చెబుతున్నాయి కానీ మనకళ్లముందే కాలువల్లో నీళ్ల పారేస్తున్న ఇప్పటివరకు రైతులకు నీరు ఇవ్వలేదన్నారు. ఎక్కడా కూడా తూములు ఏర్పాటు చేయలేదని మండిపడ్డారు. 8ఏళ్ల తర్వాత అధిక వర్షాలకు నీటితో కళకళలాడుతోందని అన్నారు. జొన్నగిరి చెరువులో పుష్కలంగా నీరు ఉన్నప్పటికీ ఆనకట్ట కింద 266ఎకరాలలో ముళ్లపొదలు ఏపుగా పెరిగి పంట సాగుకు నోచుకోవడం లేదని అన్నారు. ముళ్ల పొదలను ఉపాధి హామీ నిధులతో తొలగించి రైతులు పంటసాగునకు ఉపయోగపడేలా కృషి చేయాలన్నారు. అలాగే ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యేతో మాట్లాడి త్వరలో ఇరిగేషన్ మంత్రిని కలిసి జొన్నగిరి రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జగదీష్, అనంతపురం జిల్లా కార్యదర్శి జాఫర్, ఎంపిపి ఎర్రనాగప్ప, గుంత రఘు, జొన్నగిరి సిపిఐ నాయకులు సిహెచ్ వెంకటేశ్వర్లు, కామన్న, రఫీ, వెంకటేశ్వరరెడ్డి, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయంలో పనిచేయని సర్వర్..!

**:- తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రజలు**

**పత్తికొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త**
తమ పొలాలు, ప్లాట్లు అమ్మకం, కొనుగోలు చేయడం, ఆస్తులు రద్దు పరిచేందుకు ప్రతిరోజు సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వందల సంఖ్యలో ప్రజలు వస్తుంటారు. అయితే మంగళవారం రోజు సర్వర్ పనిచేయకపోవడంతో సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టే సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సర్వర్లు పనిచేయకపోతే ఎలా అని పలువురు ప్రశ్నిస్తున్నారు. రిజిస్ట్రేషన్ కొరకు సుదూర ప్రాంతాల నుండి వచ్చామని ఇప్పుడు సర్వర్ పనిచేయకపోవడంతో ఏం చేయాలో అర్థం కావడం లేదన్నారు. చలానాలు కూడా కట్టామని సర్వర్ పనిచేయకపోవడంతో మళ్లీ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. సర్వర్ పనిచేయకపోవడంతో కార్యాలయం బోసిపోయింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి సర్వర్ ప్రాబ్లమ్ రాకుండ చూసుకోవాలన్నారు. ఏవైన సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే సరిచేసుకుని ప్రజలు ఇబ్బందులు పడకుండ చూడాలని పలువురు కోరుతున్నారు.

# రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో పోటీలకు ఎంపికైన పగిడ్యాల జెడ్పీపాఠశాల విద్యార్థులు

**పగిడ్యాల, అక్టోబరు 29, ప్రభాతవార్త**
రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో పోటీలకు పగిడ్యాల జెడ్పీపాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూదనరావు, పిడి కృష్ణ మంగళవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ 43వ రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో పోటీలు ఈ నెల 25వతేదీ నుండి 27వతేదీవరకు చిత్తూరు జిల్లా జెడ్పీపాఠశాల ఆగరాంపల్లి, కాణిపాకంలో జరిగాయన్నారు. ఈ పోటీలలో పాల్గొని ప్రతిభను కనబరిచిన కె.గంగాధర్ (9వతరగతి) కె.చరణ్ (9వతరగతి) చిరంజీవి భానుప్రియ (7వతరగతి) రాష్ట్రస్థాయి జూనియర్ ఖో-ఖో పోటీలకు ఎంపికైన వీరిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.మధుసూదనరావు, పీడి కృష్ణ, దృవపత్రాలను సీనియర్ ఉపాధ్యాయులు ఎస్.ఓ రషీద్‌మియ్యా అందజేశారు. ఈ కార్యక్రమంలో క్రీడాశ్రీ తోకల పీతాంబరెడ్డి, శ్రీమతి టిఎం శైలకుమారి, బి.శివ, డివి.రమణారావు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి పోటీలకు క్రీడాకారిణి ఎంపిక

**:-ప్రత్యేకంగా అభినందించిన ఉపాధ్యాయులు**

మంత్రాలయం, అక్టోబర్ 29, ప్రభాతవార్త :నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారిణి జాతీయస్థాయి ఫుట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం హంపయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు. వివరాల మేరకు పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న షేక్‌ముసఖాన్ అనే క్రీడాకారిణి ఈనెల 25వ తారీఖునుండి 28 వరకు హిందూపురంలో జరిగిన అండర్-14 రాష్ట్రస్థాయి ఫుట్‌బాల్ పోటీలు జరిగాయన్నారు. ఈ పోటీల్లో కర్నూలు జిల్లా తరుపున పాల్గొన్న క్రీడాకారిణి ఉత్తమ ప్రతిభ కనబరిచి డిఫెన్ ్స, గోల్‌కీపర్ విభాగంలో ఏపిజట్టుకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. నవంబర్ నెలలో జమ్మూ కాశ్మీర్ రాజధాని శ్రీనగర్‌లో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటుందని తెలియజేశారు. జాతీయస్థాయికి ఎంపికైన క్రీడాకారిణిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విఠోభారావు, చంద్రశేఖర్, రామన్న, నాగభూషణం, ఉమామహేశ్వరి, పుష్పలత, రాజశేఖర్, సత్యనారాయణ. శివశంకర్, ప్రసన్నకుమారి, అమీన్, వీరేష్‌రావు, సంధ్యారాణి, శ్రీనివాసులు, ఈరన్న, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫుడ్ మేళా

**నందికొట్కూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో ఫుడ్ మేళా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం జరగిన ఫుడ్ మేళాలో విద్యార్థినీలు పాల్గొని వివిద రకాల ఆహార పదార్థాలను రుచికరంగా తయారు చేసి ఫుడ్ మేళా పోటీలలో పాల్గొన్నారు. కళాశాల ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.రవి అధ్యక్షత వహించి ఆహార పదార్థాలను పరిశీలించి ప్రతిభ కనపరిచిన వారిని విజేతలుగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసి కో-ఆర్డినేటర్ డా.బి.పరిమళాదేవి, మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డా.ఎం.అమరావతి, కో-కన్వీనర్ డా.తలత్‌ఫర్వీన్, ఢథభ్యాసి సభ్యులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# పత్తికొండ డిఎల్‌పిఓను సన్మానించిన చిప్పగిరి ఎంపిడిఓ సిబ్బంది

**చిప్పగిరి, అక్టోబరు 29, ప్రభాతవార్త :** పత్తికొండ డిఎల్‌పిఓగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎల్‌పిఓ వీరభద్రప్పను చిప్పగిరి ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది ఈఓపిఆర్‌డి బాలన్న ఆధ్వర్యంలో పంచాయతీ కార్యదర్శులు మంగళవారం కలిసి శాలువా, పూలదండలతో ఘనంగా సత ్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా ఈఓపిఆర్‌డి బాలన్న మాట్లాడుతూ పత్తికొండకు వీరభద్రప్ప రావడం సంతోషకరమన్నారు. విధి నిర్వహణలో అనుభవజ్ఞుడు వీరభద్రప్ప అని కొనియాడారు. డిఎల్‌పిఓ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని గ్రామాల్లో పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సురేంద్రనాథ్, సిసింద్రీ, నరేంద్ర, నాయక్, సుధీర్, నరసింహులు, ప్రమీల, ప్రియాతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదానానికి మించిన దానమంటూ లేదు..

**:- లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్‌కు జాతీయ సేవా పురస్కారం**
**:- తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్**

**చిప్పగిరి, అక్టోబరు 29, ప్రభాతవార్త**
మానవుని జీవితంలో రక్తదానానికి మించిన దానమంటూ ఏదీలేదని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ విసి సజ్జనార్ పేర్కొన్నారు. సోమవారం రాత్రి ఇండియా బ్లడ్ డోనర్స్‌క్లబ్ ఎనిమిదో వార్షికోత్సవంను సుందరయ్య తెలుగు విశ్వవిద్యాలయం ఎన్‌టిఆర్ ఆడిటోరియం హైదరాబాద్‌లో యంగ్ ఇండియా బ్లడ్ డోనర్స్ క్లబ్ 8వ వార్షికోత్సవం ఫౌండర్ జెబి బాలు భద్రాది కొత్తగూడెం అధ్యక్షతన నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి వివిధ రాష్ట్రాల నుండి రక్త సహాయం చేస్తున్న యువకులు పాల్గొన్నారు. అందులో భాగంగా గుంతకల్లు పట్టణానికి చెందిన లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఫౌండర్ రంజాన్‌తో పాటు రెడ్ డ్రాప్ బ్లడ్ ఆర్గనైజేషన్ యాక్టివ్ మెంబర్ టంగుటూరి రోషన్ పాల్గొన్నారు. 18సం॥ల నుండి టంగుటూరి రోషన్ 16సార్లు రక్తదానం చేసి ప్రాణాలు కాపాడిన సందర్బంగా జాతీయ పురస్కార అవార్డులను అందచేశారు. ఈ సందర్బంగా మంగళవారం చిప్పగిరిలో లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ విలేకర్లతో మాట్లాడుతూ తాము బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషనల్ ద్వారా అత్యవసర సమయాల్లో వివిధ రకాల రక్తం బ్లడ్ రోగులకు అందచేసి ప్రాణాలను కాపాడినట్లు తెలియజేశారు. దీనిని గుర్తించిన జాతీయ సంస్థ తమను సన్మానించి యంగ్ ఇండియన్ జాతీయ సేవా పురస్కారం అవార్డులను ఐపిఎస్ అధికారి విఎస్ సజ్జనార్ చేతుల మీదుగా అందుకోవడం హర్షించదగ్గ విషయమన్నారు. దీంతో తమకు మరింత బాధ్యత అప్పగించినట్లు ఉందన్నారు. ముున్ముందు అందరి సహకారంతో ఇంకా ఎక్కువగా బ్లడ్ అందచేసి సేవా కార్యక్రమాల్లో పాల్గొంటామని రంజాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు బ్లడ్ బ్యాంక్ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలి

**దేవనకొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఇంటర్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అబ్దుల్లా, మండల కార్యదర్శి రవితేజలు అన్నారు. మంగళవారం జూనియర్ కళాశాల నుండి తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యలన్నీ పరిష్కరిస్తామని యువగళంలో నారా లోకేష్ హామీ ఇచ్చారని కానీ అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తున్నా విద్యారంగంలో ఉన్న సమస్యలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నారు. విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే జీఓ 77ను వెంటనే రద్దు చేయాలన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలన్నారు. లేనిపక్షంలో పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, ప్రకాష్, జయసూర్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఆదోని క్రీడాకారులు

**ఆదోని అర్బన్, అక్టోబరు 29, ప్రభాతవార్త**
రాయలసీమ యూనివర్సిటీ సౌత్‌జోన్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌కు ఆదోని క్రీడాకారులు ఎంపికైనట్లు కర్నూలు జిల్లా కబడ్డీ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ ఫిలిప్స్ కబడ్డీ టీం కోచ్ ఎస్ అమర్ ప్రకాష్ తెలిపారు. ఆర్ట్స్ కాలేజీ డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థి వి సతీష్, ఫస్ట్ ఇయర్ ఎం అవినాష్, జ్యోతిర్మయి కాలేజ్ బి జమ్మన్నలు ఎంపికయ్యారన్నారు. వీరు ఈ నెల 30 నుండి నవంబరు 3వ తేదీ వరకు చెన్నైలో జరిగే రాయలసీమ యూనివర్సిటీ సౌత్‌జోన్ నేషనల్ కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. సతీష్ కపటి గ్రామం, అవినాష్, జమ్మన్న ఆదోని ఫిలిప్స్ కబడ్డీ క్రీడాకారులు ఎంపికైనందున ఆర్ట్స్ కాలేజ్ యాజమాన్యానికి పిడి ఎర్రసాను, జ్యోతిర్మయి కాలేజ్ పిడిలకు అమర్‌ప్రకాష్ కృతజ్ఞతలు తెలిపారు.

# జాబ్ మేళాకు విశేష స్పందన

**ఆదోని అర్బన్, అక్టోబరు 29, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నైపుణ్యాభివృద్ది మరియు శిక్షణ శాఖ వారి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ, యువకుల కొరకు మంగళవారం సాయి జూనియర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందని సాయి జూనియర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జనార్థన్, ఏఓ ప్రసాద్‌లు తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ ఈ జాబ్ మేళా నందు క్యూస్ లిమిటెడ్ కంపెనీ మరియు డోంట్ హస్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఉద్యోగాల కొరకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ జాబ్ మేళాలలో దాదాపు 80మంది నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారన్నారు. వీరిలో 20మంది ఉద్యోగాలకు ఎంపికైనట్లు తెలిపారు. స్కిల్ ప్లేస్‌మెంట్ అధికారి సాయితేజ, జిల్లా ఉపాధి కల్పన శాఖ సిబ్బంది వైపి నరసింహులు, స్కిల్ హబ్ కోఆర్డినేటర్లు నరసప్ప, రాజశేఖర్, సిబ్బంది, నిరుద్యోగులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఉర్దూ పాఠశాలను సొంత భవనంలో కొనసాగించాలి

**దేవనకొండ, అక్టోబరు 29, ప్రభాతవార్త :** దేవనకొండ మండల కేంద్రంలో ఉన్న ఉర్దూ పాఠశాలను సొంత భవనంలో కొనసాగించాలని డివిఎంసి సభ్యులు కాకర్ల శాంతికుమార్ అన్నారు. మంగళవారం కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారి (డిఈఓ) శామ్యూల్‌పాల్‌ని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేవనకొండ మండలంలోని దేవనకొండ గ్రామంలో ముస్లిం మైనార్టీ జనాభా ఎక్కువగా ఉన్నారని దీనిని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఉర్దూ పాఠశాల ఏర్పాటుకు ముందుకొచ్చిందన్నారు. ఉర్దూ పాఠశాల భవనం ఏర్పాటు కోసం దేవనకొండ సంతమార్కెట్ గ్రామం పంచాయతీ స్థలం ఇవ్వడం జరిగిందని 2014టిడిపి ప్రభుత్వంలో మంజూరుపత్రం వచ్చి పనులు ప్రారంభించారన్నారు. ప్రస్తుతం అరకొర వసతులతో దేవనకొండలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు విద్య చెబుతున్నారన్నారు. తక్షణమే నిర్మాణం చేపట్టి పనులు పూర్తి చేసి ముస్లిం మైనార్టీ పేద విద్యార్థులకు విద్యను అందించాలని కోరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ హౌసింగ్ బిల్లులకు మామ్ముళ్లు వసూళ్లు చేస్తున్నా.. పట్టించుకోని హౌసింగ్ అధికారి..!

**ఆలూరు రూరల్, అక్టోబర్29, ప్రభాతవార్త:**
ఆలూరు పట్టణంలో 2014లో ఎన్టీ ఆర్ హౌసింగ్ నిర్మాణం కొరకు చాలా మంది లబ్దిదారులు దరఖాస్తు చేసుకోగా అందులో కొంత మందికి ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇల్లు మంజూరయ్యాయి. ప్రభుత్వం లబ్దిదారులకు ఇంటి నిర్మాణం కొరకు రూ.1.50లక్షలు అందిస్తుంది. ఇందులో రూ.1.20లక్షలు హౌసింగ్ బోర్డు నుండి బ్రిక్స్, స్టీల్ మరియు ఇసుక గత ప్రభుత్వమే అందించింది. మిగతా టాయిలెట్, బాత్‌రూమ్‌ల నిర్మాణం కొరకు రూ.30వేలు ఎన్ఆర్ఈజీఎస్ కింద అందిస్తుంది. ఇందులో హౌసింగ్ అధికారులు రెంటల్ లెవల్‌లో ఒకసారి, బేస్మటం లెవల్‌లో ఒకసారి, ఆర్సీ సమయంలో ఒకసారి ఫోటో తీసి అప్‌లోడ్ చేయాల్సి ఉంటుంది. అయితే ఇందులో కొంత మంది లబ్దిదారులు అనివార్య కారణాల వల్ల మధ్యలోనే నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇందులో భాగంగా 2019లో వైసీపీ ప్రభుత్వం రావడంతో ఎన్టీఆర్ గృహాల నిర్మాణాలు ఎక్కడివక్కడే నిలిచిపోయాయి. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రధానంగా హౌసింగ్ పై దృష్టిసారించింది. 2014లో నిలిచిపోయిన హౌసింగ్‌కు సంబంధించిన వివరాలు తీసుకుని వాటి నిర్మాణాలను



ఎంతవరకు వచ్చాయని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అయితే దీన్ని అదునుగా భావించిన కొంత మంది అధికారులు మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుని గతంలో నిలిచిపోయిన ఎన్టీఆర్ గృహాలకు బిల్లులు మంజూరయ్యాయని అయితే వీటిని వెంటనే విడుదల చేయాలంటే అధికారులకు డబ్బులు ముట్టచెప్పాలంటూ మధ్యవర్తుల ద్వారా లబ్దిదారులకు సమాచారం చెరవేస్తున్నారు. అయితే కూటమి ప్రభుత్వం మాత్రం మధ్యవర్తులను ఎవరిని సంప్రదించకుండా నేరుగా అధికారుల దగ్గరకు వెళ్లి పనులు చేయించుకోవాలని చెబుతుంటే అధికారులు మాత్రం వీటన్నింటిని పట్టించుకోకుండా మధ్యవర్తులను ఏర్పాటు చేసుకుని తమ పనులను కానిస్తున్నారు. బాధితుడు వీరేష్ మాట్లాడుతూ 2014లో ఎన్టీఆర్ హౌసింగ్ కింద ఇల్లు మంజూరైందని ప్రభుత్వం రూ.1.50లక్షలు కేటాయించగా, 2015లో రూ.20వేలు మాత్రమే వచ్చాయని మిగతా నగదు రాలేదని వీరేష్ తెలియజేశారు. ఇదే విషయం పై ఆలూరు హౌసింగ్ వర్క్ఇన్‌స్పెక్టర్ ఒక దళారిని వీరేష్ దగ్గరకు పంపించి పాత బిల్లులు మంజూరు కావాలంటే కొంత డబ్బు ఇవ్వాలని తెలుపగా నేను కూడా ప్రెస్ రిపోర్టర్ అని చెప్పగా అయితేనేమి సార్ తప్పనిసరిగా డబ్బులు తీసుకురావాలని చెప్పారని లేకపోతే మీకు ఆన్‌లైన్‌లో ఎక్కివనంటూ దళారి తెలపడంతో ఏమి చేయాలో అర్థంకావడంలేదని బాధితుడు అన్నారు. అధికారులు మామ్ముళ్లు అడుగుతుంటే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇదే విషయం పై హౌసింగ్ డీఈఈ ఆదినారాయణను వివరణ కోరగా మధ్యవర్తులను ఎవరిని నమ్మొద్దంటూ అలాగే మా సిబ్బంది ఎవరైనా డబ్బులు అడిగినా నా దృష్టికి తీసుకురావాలంటూ, ప్రభుత్వం ఇచ్చే సొమ్ము లబ్దిదారులకు చేరాలని ఆయన చెప్పారు.

# బంగారం కోసమే.. ఆర్ఎంపి డాక్టర్ కొండయ్య హత్య

**కొలిమిగుండ్ల, అక్టోబర్29, ప్రభాతవార్త:**
కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం గ్రామానికి చెందిన ఆర్ఎంపి డాక్టర్ కొండయ్య భార్య వెంకటేశ్వరమ్మ గత 25వ తేది నుండి తన భర్త కనిపించడంలేదని కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది. సదరు కేసు విచారణ నిమిత్తం తిరుగుతుండగా జీఎన్ఎస్ఎస్ కెనాల్ కాలువలో 26వ తేదిన ఆర్ఎంపి డాక్టర్ కొండయ్య మృతదేహం తలకు బలమైన గాయాలు తగిలి కనిపించింది. మిస్సింగ్ కేసును అనుమానస్పద కేసుగా నమోదుచేసి కొలిమిగుండ్ల సీఐ రమేష్‌బాబు విచారణ చేస్తుండగా ఆర్ఎంపి డాక్టర్ కొండయ్య 25వ తేది మధ్యాహ్నం బెలుంశింగవరం గ్రామానికి చెందిన శ్రీనాథరెడ్డికి ఫోన్‌చేసి తన తండ్రికి ఆరోగ్యం బాగలేదని చెబితే బెలుంశింగవరం గ్రామానికి వెళ్లాడని తెలిసింది. బెలుంశింగవరం గ్రామానికి చెందిన దనపాటి శ్రీనాథరెడ్డిని అదుపులోకి తీసుకుని విచారించగా ఆర్ఎంపి డాక్టర్ కొండయ్య మెడలో ఉన్న బంగారు గొలుసు మరియు రెండు ఉంగరాలను కొట్టేయాలనే ఉద్దేశ్యంతో శ్రీనాథరెడ్డి తన తండ్రి ఆనందరెడ్డి తల్లి మహేశ్వరమ్మ ముగ్గురం కలిసి ఆర్ఎంపి డాక్టర్ కొండయ్యను చంపి మెడలో ఉన్న బంగారు గొలుసు మరియు రెండు ఉంగరాలను తీసుకుని అతను వేసుకుని వచ్చిన మోటర్



సైకిల్ మరియు మొబైల్ ఫోన్‌ను కెనాల్‌లో పడవేశామని చెప్పారన్నారు. తరువాత శ్రీనాథరెడ్డిని జీఎన్ఎస్ఎస్ కెనాల్ వద్ద ఉన్న తమ రూము వద్దకు తీసుకుని వెళ్లగా ఆర్ఎంపి డాక్టర్ కొండయ్య నుండి దొంగిలించిన ఒక బంగారు గొలుసు మరియు చేతికి ఉన్న రెండు బంగారు ఉంగరాలు, ఒక ఇత్తడి ఉంగరం స్వాధీనం చేసుకుని అక్కడే ఉన్న శ్రీనాథరెడ్డి తల్లిదండ్రులను కూడా అరెస్ట్‌చేసి రిమాండ్‌కు తరలిస్తున్నట్లు సీఐ రమేష్ బాబు తెలియజేశారు.

# మంత్రి బిసిని కలిసిన మన్నె బ్రదర్స్



**డోన్, అక్టోబరు 29, ప్రభాతవార్త**
అధికారపార్టీలో ఉంటూ డోన్ నియోజకవర్గంలో విలక్షణమైన రాజకీయాలను నడుపుతూ కార్యకర్తలకు, నాయకులకు బరోసాను అండను ఇస్తూ పార్టీ అభివృద్ధికి పాటుపడుతున్న రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఛైర్మన్ దర్మారం సుబ్బారెడ్డి తనయులైన మన్నె బ్రదర్స్ మంగళవారం రాష్ట్ర మంత్రి బిసి బిసి జనార్దన్‌రెడ్డిని కలిసారు. దర్మారం సుబ్బారెడ్డి ఇరువురు కుమారులైన మన్నె గౌతంరెడ్డి, మన్నె భరత్‌రెడ్డిలు తెలుగుయువత నేతలతో కలసివెళ్లి మంత్రి బిసి జనార్దన్‌రెడ్డిని ఆయన స్వగృహంలో కలిశారు. ఈమేరకు పార్టీ, ప్రభుత్వం లో యువకుల పాత్ర, యూత్‌కు ప్రభుత్వపరంగా అందించే చేయూతతోపాటు పలు అంశాలపై మంత్రికి మన్నె బ్రదర్స్ విన్నవించుకున్నారు. కార్యక్రమంలో మన్నెబ్రదర్స్‌తోపాటు మంత్రి బిసిని కలిసిన వారిలో రాణదీప్‌రెడ్డి, జయ తదితరులు ఉన్నారు.

# బడాబాబులకు అరటాకులో పేదవారికి కంచాలలో అయితే ఊరుకోను : భూమా

**: న్యాయ పోరాటము చేస్తాం**
**: అంతా కౌన్సిల్ ఇష్టమా?**
**: కమీషనరు, అధికారులు ఏమి చేస్తున్నారు**

**నంద్యాల, అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిది**
నంద్యాల పట్టణంలోని యస్‌జిఓ కాలనీ శివారులో ఉన్న లలితా నగరులో వింత సంస్కృతి కొనసాగుతుందిని ఇక్కడ బడాబాబుకు అరటాకులో పేదరికి కంచాలలో అయితే తాను చూస్తూ ఊరుకోనని అవసరమైతు న్యాయ పోరాటము చేస్తానని మాజీ యంయల్ఎ భూమా బ్రహ్మానందరెడ్డి మండి పడ్డారు. మంగళవారము అయన తన నివాసములోవిలేకర్లతో మాట్లాడుతూ కౌల్సిల్ సభ్యులు అదికారుల అంతా వారి ఇష్టమేనా ఎవరు చెప్పారు. ఈ వింత సంస్కృతి అంటు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మున్సుపల్ కౌల్సిల్ లో లలితా నగరు ప్రవేటు వ్యక్తులకు మున్సుపల్ స్థలం కుదించడముపై తీవ్రదస్థాయిలో అగ్రహము వ్యకతం చేశారు. కౌల్సిల లో వైసిపి సభ్యులు అదికముగా ఉండడముతో ప్రభుత్వ స్థలాన్ని ప్రవేటు వ్యక్తులకు కుదించడము ప్రపంచంలోనే వింత కౌన్సిల్ అమోదము ఒక వింత అంటు అరోపించారు. తెలుగు దేశం ప్రభుత్వం హయంలో 801అడుగుల రోడ్డు ఉన్న సమయంలో నిర్మాణాలు చేపట్టే సమయంలో అభ్యంతరం చెప్పడములో అప్పట్లో నిలిపి వేసిన



విషయాన్ని గుర్తు చేశారుమాస్టర్ ప్లాన్‌లో ఉన్న 80అడుగులరోడ్డను 60అడుగులుంచి ఇప్పుడు 30అడుగులకు కుదించడము పై తీవ్ర అగ్రహము వ్యక్తం చేశారు. అబివృద్దికి అటంకము కాదన్నారు. గతంలో ప్రజల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకుని రోడ్డు వెడల్పు చేసి సమయంలో బాదితులకు నష్టపరిహారము చెల్లించి రోడ్డు వెడల్పు చేశామని అన్నారు. ప్రస్తుతము పుట పాత్‌పై వ్యాపారాలు చేసుకొనే వారికి ఒక న్యాయము ప్రభుత్వస్థలాన్ని అక్రమించుకున్న బడాబాబులకు ఒక న్యాయమా అని ప్రశ్నించారు. ప్రభుత్వ స్థలిన్న ప్రవేటు వ్యక్తులకు దారాదత్తం చేస్తుంటే నేను ఊరుకోనని అవసరమైతే న్యాయ పోరాటము చేస్తాన్నారు. ఈ స ంథలము ప్రవేటుఎ వ్యక్తులు అక్రమిస్తుంటే జిలా కలెక్టరు మున్సుపల్ కమీషనరు అదికారులు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారుఈ విషయాన్ని ఉన్నతా దికారుల దృష్టికితీసుకుని వెల్లుతానని అన్నారు. ఈ స్థలం కుదించడముతోడబ్బులు చేతులు మారాయో ఎందుకు కౌన్సిల్‌లో అమోదము చేశారో విఇచారణ జరుపాలనిడిమాండు చేశారు ప్రస్తుతము అ స్థలము 30అడుగు ఉందో ఇంకాతక్కువ ఉందో పరిశీలిస్తానిన అన్నారు. పట్టణంలోకొన్ని ప్రాంతాల్లో 30అడుగులకు తక్కువ ఉన్నప్రాంతాల్లో అనుమతులు ఇవ్వకుండా ఇబ్బందులు పెట్టే అదికారులుఈ కుదింపు ఎలా సాద్యం అని ప్రశ్నించారు. ఎక్కడైనా కింద నుండి పైకి వెళతారు కానీ విచిత్రంగా పై నుంచి కిందకి దిగి కౌన్సిల అమోదము చేస్తున్న కౌన్సిల సభ్యులు ఎందుకు ప్రశ్నించక పోయారో అర్థము అవుతోందని అన్నారు. పట్టణ అబివృద్ది కోసం పుట్ పాల్లపై అక్రమ ణలు తొలగిస్తున్నామని చెప్పే కమీషనరు రేపు అక్రమణలు తొలగించడానాకి జేసిబిలు ఎలా తీసుకుని వెళతారుఅని ప్రశ్నించారు. ప్రభుత్వస్థలాలు అన్యాక్రాం తము కాకుండా ఉండేందుకు ఎంత దూరం అయిన వెల్లుతానిన చెప్పారు.టిడిపి ఫ్లోలాడర మహబూబ్‌వలి మాట్లాడుతూ 30అడుగులు కూడా లేదిన నిర్మాణాలు చేపడుతున్నారని మున్సుపల్ అదికారులు ఏమి చేస్తు న్నారని ప్రశ్నించారుస్థంలో సూత్రదారులు పాత్రదారులు అన్ని విషయాలు త్వరలో బహిర్గతము చేస్తామన్నారు.

# కర్నూలు నియోజకవర్గ ఓటర్ల జాబితా ప్రచురణ



**కర్నూలు మున్సిపల్, అక్టోబర్ 29, ప్రభాతవార్తః**
స్పెషల్ సమ్మరీ రివిజన్-2025లో భాగంగా కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించిన సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురించారు. మంగళవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, నగరపాలక కమిషనర్ ఎస్ రవీ ంద్రబాబు, తహశీల్దార్ ఈ వెంకట లక్ష్మీ ముసాయిదాను ప్రచురించి రాజకీయ పార్టీల ప్రతినిధులకు ముసాయిదా ప్రతులను అందజేశారు. ఈసందర్భంగా ఆర్ఓ రవీంద్రబాబు మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం ముసాయిదాలో వచ్చే నెల 28వ తేది వరకు మార్పులకు అవకాశం కల్పించిందన్నారు. కొత్త ఓటుకు ధరఖాస్తులు జాబితాలో అభ్యంతరాలు, అలాగే పేరు చిరునామా వివరాల మార్పులు, పేరు తొలగింపునకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఈసేవలను నగర పాలక తహశీల్దార్ కార్యాలయంలో లేదా స్థానిక బిఎల్ఓను సంప్రదించి ప్రజలు వినియోగించుకోవాలన్నారు. నియోజకవర్గ ముసాయిదాలో మొత్తం 2,74,649 మంది ఓటర్లు ఉన్నారని, అందులో 1,32,848 మంది పురుషులు, 1,41,774 మంది స్త్రీలు, ఇతరులు 27 మంది ఉన్నారని పేర్కొన్నారు. కార్యక్రమలో సూపరింటెండెంట్ సుబ్బన్న, వివిధ రాజకీయపార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ అమ్మవారికి పూజలు చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, అక్టోబర్29, ప్రభాతవార్త:**
బనగానపల్లె మండలంలోని యాగంటిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ అమ్మవారి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ చేసి 21 రోజుల పండుగ సందర్భంగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గ్రామానికి చేరుకోగానే గ్రామ వైసీపీ నాయకుడు బండి బ్రహ్మానందరెడ్డి, శంకర్‌రెడ్డి, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని రైతులకు పంటలు సమృద్ధిగా పండాలని ప్రజలు ఆయురా రోగ్యాలతో అష్టైశ్వర్యాలతో తులతూగాలని అమ్మవారిని కోరుకునన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బండి బ్రహ్మానందరెడ్డి, శివశంకర్‌రెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, ప్రసాదరెడ్డి, మన్మథరెడ్డి, యామ సుధాకర్‌రెడ్డి, బోయ వెంకటరాముడు,గ్రామ వైసీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు పంపిణి

**కొత్తపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్తః**



కొత్తపల్లి మండలంలో దుద్యాల గ్రామంలో కృష్ణవేణ మ్మకు ఎమ్మెల్యే జయసూర్య మంగళవారం చెక్కు పంపిణి చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అపద సమయంలో అత్యవసరంగా అప్పుచేసి వైద్యం చేయించుకున్నా పేదలకు సిఎం రీలిఫ్ ఫండ్ కొండంత అండగా నిలుస్తుందన్నారు. పేదలను అదుకునేందుకు చంద్రబాబు ప్రభుత్వం అండగా నిలుసు_ందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు మాండ్ర సేరేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, నాయకులు మల్లారెడ్డి, రఫీ, వైస్ సర ్పంచ్ మన్సూర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా పాఠశాలలో కోడెనాగు..

**మిడుతూరు, అక్టోబర్29, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మిడుతూరులోని కస్తూర్బా పాఠశాలలో కోడెనాగు ప్రత్యక్షం కావడంతో ఉపాధ్యాయులు, విద్యార్థినీలు భయబ్రాంతులకు లోనయ్యారు. వెంటనే ఉపాధ్యాయులు స్నేక్ క్యాచర్ రాముకు సమాచారం అందించారు. వెంటనే రాము కస్తూర్బా పాఠశాలకు చేరుకుని చాకచక్యంగా పామును అదుపులోకి తీసుకుని, రోళ్లపాడు వన్యప్రాణి సంరక్షణ కేంద్రం పరిసర ప్రాంతాల్లో వదిలారు. గతంలో కూడా పాఠశాల ఆవరణలో పాము సంచరించగా దానిని ఇక్కడి నుంచి తరలించినట్లు తెలిసింది. పామును అదుపులోకి తీసుకుని ఇక్కడి నుంచి తరలించడంతో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఊపిరి పీల్చుకున్నారు.



# బాణాసంచా విక్రయాలకు అధికార యంత్రాంగం బ్రేక్..?

**: 44 వేలు చెల్లించే వారికే దుఖానాలు ఇస్తారా?**
**: గడువు అరగంట మాత్రమే ఏమి జరుగుతోంది ఇక్కడ**
**: ఆర్డిఓ కార్యాలయం వద్ద ఉత్కంఠ**

**నంద్యాల, అక్టోబర్ 29,ప్రభాతవార్తప్రతినిది**
దీపావలి పర్వదినమును పురస్కరించకుని దేశ వ్యాప్తంగా బారీగా బానా సంచా పేల్చడము పరిపాటి.దీనికి సంబందించి వ్యాపారాలు కోట్లలో జరుగుతాయి.అలాంటి వ్యాపారులు కేవలము రెండు రోజులకు ప్రతి ఇంటి నుండి కొనుగోలు చేయడానికి అందరు అసక్తి చూపుతారు. దీని కోసం వ్యాపారులు కోట్ల సరుకు దిఉమతి చేసుకుని స్టాంకు పెట్టుకున్నారు. అయితే దీనిని అనుమతి కోసం దరకాస్తులు చేసుకుంటే అదికార యంత్రాంగము బ్రేక్ వేసినట్లు సమాచారము దుఖానాల ఏర్పాటు నిలిప వేస్తున్నట్లు నంద్యాల మున్సుపాల్టి అదేశాలు జారీ చేసినట్లు సమాచారము61దుఖానాలకు అనుమతిఇచ్చిన అగ్నిమాపక శాఖ అయితే 68దుఖాణాలకు అర్డిఓ కు దరఖాస్తున్నారు. ప్రభుత్వం డిగ్రీ కాలేజి మైదానములో 78దుఖాణాల ఏర్పాటుకు కాంట్రాక్టు ఇచ్చినన బాణా సంచా విక్రయదారులు పర్యవెక్షకులు దుఖానాల ఏర్పాటుదారుల నుండి ఒక్కోక్కరికి ఒక్క విదమైన రేటు అదికారులు పెట్టారని సమాచారముప్రతిపక్ష పార్టి అనుమాయాయలకు ఒక తక్కువ దర ప్రతి పక్షపార్టి అనుమాయాయలకు ఒక దర కొత్త వ్యాపారులకు ఇంకో దర సీనియర్ వ్యాపారులకు ఒక మోస్తారుఒకరి పేరు మీద అనుమతి మరొకరు నిర్వమించే దుఖాణదారులకు నుంచి అత్యదిక ధర పెట్టినట్లు సమాచారము.ఒక్కోక్క ప్రభుత్వం శాఖకు ఒకో విదమైన సర్వీసు రేటు నిర్ణయించము మంగళవారము రాత్రిలో గడువు ముగియనుండి వ్యాపారులు అర్డిఓ కార్యాఆయంను ముట్టడించారు. లక్కి డిప్ అంతా మోసమని తిరుగబడ్డారు రూ 44వేలు చెల్లించిన వారికే లైసన్సునా అంటు నినాదాలు చేశారు. ఇక్కడ కాసేపు ఉదృక్త పరిస్థితుల నెలకొన్నాయి.

# లక్ష్మాపురం పాఠశాలలో మధ్యాహ్నభోజన పథకం తనిఖీ చేసిన త్రిసభ్యకమిటీ

**పగిడ్యాల, అక్టోబరు 29,ప్రభాతవార్త**



పగిడ్యాల మండలం లక్ష్మాపురం పాఠశాలలోని మధ్యాహ్నభోజన పథకం మంగళవారం మధ్యాహ్నం త్రిసభ్యకమిటీ సభ్యులు తహశీల్దార్ శివరాముడు, మండల అభివృది అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తనిఖీ చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ మధ్యాహ్నభోజన నిర్వాహకులు మెను తప్పనిసరిగా పాటించాలన్నారు. సంతృప్తికరంగా ఉన ్నప్పటికీ ఇంకా బాగా రుచికరమైన భోజనం చేసి విద్యార్థులందరూ ఇక్కడే భోజనం చేసేటట్లు చూడవలసిన బాధ్యత పాఠశాల ప్రధానోపాధా ్యయునిదే అని అదేశించారు. భవిషత్తులో ఏలాంటి తప్పిదాలు జరిగినా విద్యార్థులకు సక్రమంగా భోజనం పెట్టకపోయినా మధ్యాహ్నభోజన నిర్వాహకులను తొలగిస్తామనీ త్రిసభ్యకమిటీ సభ్యులు తహశీల్దార్ శివరాముడు, మండల అభివృది అధికారిణి శ్రీమతి సుమిత్రమ్మ, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ హెచ్చరించారు.

# కార్యకర్తలకు భరోసా టిడిపి -ఎమ్మెల్యే



**నందికొట్కూరు, అక్టోబర్ 29,ప్రభాతవార్త:**
కార్యకర్తలకు భరోసా ఇచ్చేది తెలుగుదేశం పార్టీ మాత్రమేనని నిరంతరం వారి సంక్షేమానికి అండగా ఉంటుందని నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య తెలిపారు. మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సభ్యత్వాల నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఏ రాష్టంలో లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు రూ.100 కడితే రూ.5 లక్షల ప్రమాద బీమా వసతి కల్పించి వారికి భరోసా కలిస్తున్న ఏకైక పార్టీ టిడిపి అని కావున ప్రతి కార్యకర్త తప్పని సరిగా పార్టీ సభ్యత్వం తీసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మొల్లా రబ్బానీ, కౌన్సిలర్లు జాకీర్‌హుస్సేన్, బాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి, పలుచాని మహేశ్వర్‌రెడ్డి, దేశెట్టి శ్రీనువాసులు, ఇనాయతుల్లా, మైనార్టీ నాయకులు సౌది చాంద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి

**- ఎమ్మెల్యే జయసూర్య**

**కొత్తపల్లి, అక్టోబర్ 29, ప్రభాతవార్తః**
భూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే జయసూర్య అన్నారు. మంగళవారం కొత్తపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారవేదికలో ఆయన పాల్గొన్నారు. మండలంలో ఎత్తిపోతల పథకం ఏర్పాటు చేసి సాగునీరు అందించాలని రైతులు ఎమ్మెల్యేకు విన్నవించుకున్నారు. పలు సమస్యలపై 51 అర్జీలను ఎమ్మెల్యేకు అందజేశారు. సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అయా శాఖల అధికారులకు ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండల తహశీల్దార్ ఉమా రాణి, ఎంపిడిఓ మేరీ, టిడిపి మాండ్ర సురేంద్రనాథ్‌రెడ్డి, మండల కన్వీనర్ నారపురెడ్డి, క్లస్టర్ ఇంచార్జీ లింగస్వామి గౌడ్, అయా సర్పంచ్‌లు లక్ష్మీదేవి, చంద్రశేఖర్ యాదవ్, టిడిపి నాయకులు మాజీ మండల కన్వీనర్ చంద్రశేఖర్‌రెడ్డి, జడ్డు వెంకటరెడ్డి, టిడిపి నాయకులు నాగేశ్వర్‌యాదవ్, బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మాభూమి మాకు ఇప్పించండి..

**- తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతు ఆవేదన**



**బండిఆత్మకూరు, అక్టోబర్ 29, ప్రభాతవార్తః**
మాభూమి మాకు ఇప్పించండి ప్రభూ అంటు బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన సంజన్న ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్లితే మండలంలోని లింగాపురం గ్రామానికి చెందిన సంపంగి సంజన్న తండ్రి పెద్ద సంజన్నకు జిసి పాలెం గ్రామ పొలిమేరలో సర్వేనం.422/ఏ2 4.22 ఎకరాల భూమి ఉంది. ఈభూమి తన తండ్రి సంపంగి శ్రీను నుంచి వారసత్వంగా వచ్చింది. ఈ సర్వేనంబరు గల భూమి కోవెలకుంట్ల సబ్ రిజిష్టర్ కార్యాలయంలో మరోకరి పేరుమీద రిజిష్టర్ అయింది. ఈవిషయానికై సంజన్న కోవెలకుంట్ల సబ్ రిజిష్టర్‌ను వివరణ అడగ్గా ఆర్ఓఆర్ ద్వారా మరోకరికి రిజిష్టర్ చేశామని తెలిపారు. ఈవిషయంపై బండిఆత్మకూరు తహశీల్దార్ దోని ఆల్‌ప్రేడ్ దగ్గరకు మాతండ్రి పేరుమీద ఉన్న భూమి మరోకరి పేరుమీద రిజిష్టర్ అయినట్లు ఎమ్మార్వోకు మొరపెట్టుకున్నారు. మాభూమి మా పేరుమీద అన్‌లైన చేయాలని కోరారు. గతంలో మా త ండ్రి గారి భూమి మాకే చెందుతుందని ఎండార్స్‌మెంట్ ఇచ్చారని తెలిపారు. ఎమ్మార్వో మాట్లాడుతూ మీ సమస్యను ఉన్నతాధికారులకు తెలియజేస్తామని దానిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పాలకొమ్మ చెట్టుపై.. మళ్లీరగడ..!

**: వైసిపి తెలుగుదేశం సభ్యుల మధ్య గరంగరం**

**నంద్యాల,అక్టోబరు 29,ప్రభాతవార్తప్రతినిధి**
మున్సుపల్ కౌల్సిల్ సమావేశములో పాలకొమ్మ చెట్టుపై మళ్లి గరం గరం సాగింది.మంగళవారము నంద్యాల మున్సుపల్ సమావేశము ఉదయం 11గంటలకు ఛైర్మన్ మాబున్నీసా అద్యక్షతన నిర ్వహించారు. ఇందులో యస్‌జిఓ కాలనీ అవతల ఉన్న మాస్టరు ప్లాన్ కూర్పు బారీగా జరిగిందని సభ్యులు అడుగుగా దానిపై ఎవరు నోరెత్తక పోవడము ఛైర్మన్ పాస్ అన్నారు. అయితే మున్సుపల్ కౌల్సిల్ లో అందరు ఒక్కతాటిపైకి వచ్చినట్టు సమాచారము గత రెండు మూ సమావేశల్లో మాస్టరు ప్లాన్‌పై పెద్ద దుమారు రేపారు. అయితే నేటి సమావేశములో రెండు పార్టిలో లోపాయకారి ఒప్పందముతో పాస్‌కిందకు రావడము జరితోంది. మొదట 80అడుగు వెడల్పు ఉన్న రోడ్డు రెండ సమావేశ ములో 60కి చేరుకుంది.చివరకు నేటి సమావేశములో 30అడుగులకు చేరుకున్నా ఎవరు మాట ఎత్తలేదు. అంటే నంద్యాల ఏమి చేసిన ఎవరు పట్టించుకోరు ఎవరికి అందాలి ఒసన ముడుపులు వారికి ముట్టితే చాలు ప్రభుత్వం ప్రజలు ఎంత ఇబ్బందులు పడ్డా సరే వారి జేబులు నిండితే చాలు అనే రీతిలో సాగుతుంది. గతంలో బాలాజీ కాంప్లెక్సులో 80అడుగు రహా దారి మాయం తాజాతా యస్‌జిఓ కాలనీశివారు లలితా నగరు సమీపములో 60అడుగుల రహదారి కాస్త 30అడుగుల రహదారిగా మార్పుదీనిబట్టి చూస్తే ఇక్కడ ఎవరు దేనిని అక్రమించుకున్న దానిని కౌల్సిలో పాస్ చేస్తారన్న మాటా? అయితే జనము కళ్ల కప్పడానిక మాత్రము పాలకొమ్మ చెట్టు విషయం చర్చించి సభను గరం గరం చేయడము పరిపాటి అయింది.మాకు కావాల్సింది పాలకొమ్మ చేట్టు అక్కడున్న మున్సుపల్ స్థలము అంటు వైసిపి నాయకులు పట్టుపట్టడా తెలుగు దేశం నాయకుడు ఎప్పుడో 7సంవత్సరాలక్రితము జరిగిన దానిని ఇప్పడు తీసుకు వచ్చి సభ సమయాన్ని వృదా చేయరాదని అనడముతో సభలో గందరగోలము జరిగింది. అక్కడ కాంప్లెక్సు నిర్మాణము జరిగింది. కొందరు ప్రారంభోత్సవమునకు వెల్లారని అనడముతో తెలుగు దేశం సభ్యులు కలుగ జేసుకోవడముతో సభలో గందరగోలము జరిగింది.కోర్టు పరిదిలో ఉన్న దానిని చర్చించ కూడదని వైస్ పాంషావలి అన్నారు.అక్కడ జరుగాల్సిన విషయాలన్ని జరిగాయని కొందరకు గరంగరంగా మాట్లాడారు అనంతరము మరో సభ్యుడు మాట్లాడుతూ అసలు అక్కడ మీరు ఇచ్చిన అప్రూవల్ దేనికి సర్ అంటు ప్రశ్నించారు. దీనికి సంబందిత అదికారి సమాదానము ఇస్తు ఇంటి నిర్మాణము కోసం అక్కడ జరిగింది ఏమిటన్నారు. కాంప్లెక్సు మరి మీరు ఏమి చేస్తున్నారు సారూ అంటు వ్యంగాస్రాతలు సందించారు. అంటే ఇక్కడ ఎవరు ఏమి అక్రమించుకున్న ఎవరిది వారిక ముట్టితే చాలు ప్రజలు ప్రభుత్వం ఏమైన సరే కదా అంటు ప్రశ్నించారు. అనంతము మాజీ చైర్మన్ దేశం సులోచన అదికారులకు నాల్గు ప్రశ్నలు సందించగా అదికారులు సమయం కావాలని కోరడము అదే వచ్చే కౌల్సిల్‌లో చెప్పగలరా అంటు అమె ప్రశ్నించారు.అందుకు




అదికారులు ఓరే చెప్పడము జరిగింది. మరో కౌల్సిలరు కృష్ణమోహన్ కలుగ చేసుకుని అద్యక్ష అజెండా ప్రతులను ఇంటికి పంపిస్తే సంతాకాలు పెట్టి పంపడానికి ఏమైన రూల్సు ఉంటే చెప్పండి అక్కడికు వచ్చి ఈ ఖర్చు అంతా ఎందుకు అంటు కోరడము జరిగింది అదే విదము నావార్డు జన్మ దన్యము అయింది ఎందుకంటే కమీషనరు నా వార్డుకు వచి ్చ కాలువలు ఇతర వాటిని చెక్ చేశారు ఎందుకంటే ఈ రోజు సమావేషాలు ఉన్నాయని వచ్చారేమో అన్నారు.అనంతరము మాట్లాడుతుండగా కమీషన్‌రు సెల్ మాట్లాడు తుంటే సర్ ఇక్కడ వినండ ఇంటు అన్నారు, అయన మాట్లాడుతుంటే మీకు మీ ప్రసంగాన్ని నేను వింటున్న మాట్లాడండి అంటు చైర్మన్ అన్నారు.అయనకు ఎంత సెల్ వచ్చేనేమి సమావే షము ముఖ్యంగా కదా అంటు అన్నారు. మరోక కౌల్సిల్ సభ్యులు కుక్కల, విషయం సచివాలయ నిర్మాణము గురించి ప్రస్తావించారు.అలాగే దోమలు అదికముగా ఉన్నాయని ఫాగింగ్ కాదు స్ప్రేరే చేయాలని కోరారు. దీనికి సంబందిత అదికారి సమాదానము ఇస్తు ఫాగింగ్ చేయ్యలేదా అంటు ప్రశ్నించారు. పోగ పెట్టారు అది కాదు స్ప్రేరే చేయాలని కోరుతున్నాము అన్నారు. దీనికి కమీషనరు కలుగ చేసుకుని దోమకు మూఐదు కిలో మీటర్లు ఎగిరి వచ్చే గుణము ఉంది కాబట్టి ఊరరి బయటనుండి కూడా వస్తు ంటాయని సమాదానము చెప్పారు.